పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 32 | శనివారం 2-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# జర్నలిస్ట్ హత్యకు నిరసనగా ర్యాలీ

**జర్నలిస్టులను హత్య చేసిన వాళ్లను ఎన్కౌంటర్ చేయాలి: పాశం యాదగిరి**

**జర్నలిస్ట్ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వాలి: కె కోటేశ్వరరావు**

**జర్నలిస్ట్ హత్యకు నిరసనగా హైదరాబాద్ ఆర్ట్స్ కాలేజీ వద్ద క్యాండిల్ ర్యాలీ**

**అవినీతి అక్రమాలను బయట పెడుతున్న జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు, హత్యలు ఇదేనా**

**అవినీతి అక్రమాలను ప్రశ్నించేది అడిగేది ఎవరు.? వాస్తవాలు రాయకుంటే అవినీతి అక్రమాలే రాజమేలుతాయి**

**జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయింది, వెంటనే "జర్నలిస్టు ప్రొటెక్షన్ యాక్ట్" తీసుకురావాలి**





**హైదరాబాద్ స్టేట్బ్యూరో, మీడియా టుడే మే 1 :**
తెలుగు రాష్ట్రాలలో మరోసారి జర్నలిస్టుల భద్రత అంశం వేడెక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్యపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, కె. కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసనలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై తమ ఆవేదనను వ్యక్తం చేశారు. సాయంత్రం వేళ ప్రారంభమైన ఈ ర్యాలీ భావోద్వేగభరితంగా సాగింది. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని, "జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి", "నిజం రాస్తే నరహత్యలా.?" వంటి నినాదాలతో పాల్గొన్నవారు న్యాయం కోరారు. హత్యకు గురైన జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ దేశంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం అయిన మీడియాపై దాడులు పెరుగుతున్నాయి. వాస్తవాలను వెలికితీసే జర్నలిస్టులు లక్ష్యంగా మారుతున్నారు. వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని మండిపడ్డారు. మరో ముఖ్య అతిథి కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ నిజం రాసే వారికి బెదిరింపులు, అక్రమ కేసులు, చివరకు హత్యలు జరుగుతున్నాయి. ఇది అత్యంత ప్రమాదకర పరిణామని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, రాజకీయ నాయకులు మాఫియాలకు అండగా నిలవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. అక్రమాలు, అవినీతి బయట పెట్టే జర్నలిస్టులను కనుమరుగు చేయాలనే కుట్రలు జరుగుతున్నాయని దీనిని సమాజం సహించకూడదని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న పలువురు యువ జర్నలిస్టులు మాట్లాడుతూ తమకు భద్రతపై తీవ్ర ఆందోళన ఉందని వాస్తవాలు రాయలేని పరిస్థితిలు నెలకొన్నాయని తెలిపారు. నిజం రాయాలా.? లేకప్రాణాలు కాపాడుకోవాలా.? అనేపరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, దాడులకు పాల్పడిన వారిపై వేగంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చివరగా మృతి చెందిన జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి కి నివాళులు అర్పిస్తూ ముగిసింది. అయినప్పటికీ, జర్నలిస్టుల భద్రతపై ఉన్న అనిశ్చితి మాత్రం ఇంకా తొలగలేదని స్పష్టమైంది. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులకు రక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నిరసనకారులు హెచ్చరించారు.

# కార్మికుల పక్షమే..

## ఆర్టీసీ సమస్యలను వంద శాతం పరిష్కరిస్తాం

**సంస్థ ఆగిపోతే ఊపిరి పోయినట్లే: సీఎం రేవంత్‌రెడ్డి..**

**ముఖ్యమంత్రిని కలిసిన కార్మిక సంఘాల నేతలు**

హైదరాబాద్, మే 1: **మీడియా టుడే**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) బస్సుల నిర్వహణలో డీజిల్ ఖర్చులు తగ్గించుకునేందుకే విద్యుత్ (ఈవీ) బస్సులను వాడుకలోకి తెస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈవీ బస్సుల కారణంగా సంస్థలో ఏ ఒక్క డ్రైవర్‌నూ తగ్గించబోమని ప్రకటించారు. కార్మికులతోనే ప్రభుత్వం ఉంటుందని, వారి సమస్యలను వంద శాతం పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధి, మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రజలకు మంచి సేవలందించే కార్యాచరణ కోసం ముందుకు వచ్చినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు పట్టుదలతో పనిచేయడం వల్లే దేశంలోనే గొప్ప సంస్థగా ఆర్టీసీ నిలిచిందన్నారు. "నేను వేరు, మీరు వేరు అనే భావన ఎన్నడూ లేదు. అందరం కలిస్తేనే ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆర్టీసీ కార్మికులు కోరుకున్నారు. ఆర్టీసీ కార్మికుల పోరాటాల్లో మేమూ ఉన్నాం" అని సీఎం అన్నారు. గాజులరామారంలో వంద ఎకరాల్లో బస్ టెర్మినల్, శంషాబాద్‌లో 150 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. 1000 ఈవీ బస్సులు కొనుగోలు చేసి మెట్రోతో అనుసంధానం చేస్తున్నామని, మినీ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అందజేయాలనుకుంటున్నామని చెప్పారు. డీజిల్‌పై ఆర్టీసీకి ఏటా రూ.2 వేల కోట్ల ఖర్చు అవుతుందని, ఈ ఖర్చును తగ్గించుకోవడానికే ఈవీ బస్సులు తెస్తున్నామని వెల్లడించారు.

**బకాయిలు క్లియర్ చేస్తున్నాం..**
ఆర్టీసీలో బకాయిలు తమ ప్రభుత్వ హయాంలో పెట్టినవి కావని సీఎం రేవంత్ అన్నారు. కానీ, వాటిని క్లియర్ చేసేందుకు తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈసారి ఉద్యోగులకు రూ.1000 కోట్ల బకాయిలు విడుదల చేశామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు చేపడుతున్నామని, ఏవైనా సమస్యలు ప్రభుత్వం దృష్టికి వస్తే.. వెంటనే పరిష్కరించానని తెలిపారు. కార్మికులు, డిపో మేనేజర్ల మధ్య గ్యాప్ రాకుండా అధికారులు చూడాలన్నారు. సంస్థ ఆగిపోతే ఊపిరి పోయినట్లేనని, సంస్థకు నష్టం జరిగే పనులు చేయొద్దని కార్మిక సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో యూనియన్లు, విలీనం అంశాల్లో శాశ్వత పరిష్కారానికి యూనియన్లు చర్చించుకుని ప్రభుత్వం ముందు ఆప్షన్ పెట్టాలని సీఎం సూచించారు. ఆర్థిక అంశాలతో కూడిన పీఆర్సీ వంటి విషయాల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆర్టీసీ అప్పులపై ఉన్న వడ్డీ భారాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని, సంస్థను బలోపేతం చేసుకుని నిలబెట్టుకునేందుకు కార్మికులు సహకరించాలని కోరారు. మహాలక్ష్మి పథకంతో రూ.8 వేల కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందన్నారు.



**సమ్మె కేసుల ఎత్తివేత..**
సమ్మె కాలంలో ఆర్టీసీ కార్మికులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, మూడు రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని కార్మిక సంఘాల నాయకులు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేయగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్(ఆర్), టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్, టీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్, టీఎస్ ఆర్టీసీ కార్మిక పరిషత్, టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, తెలంగాణ ఆర్టీసీ బహుజన కార్మిక యూనియన్, తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్, టీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘ్, టీఎస్ ఆర్టీసీ సామాజిక తెలంగాణ మజ్దూర్ యూనియన్, టీఎస్ ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్, తెలంగాణ స్టేట్ ఆర్టీసీ బహుజన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉన్నారు.

# భయపడకు బిడ్డా.. కాపాడుకుంటా!

**మధ్యప్రదేశ్ పడవ ప్రమాదంలో తల్లి, నాలుగేళ్ల కొడుకు మృతి**

**బిడ్డను కాపాడుకునేందుకు తన ప్రాణాలనూ లెక్క చేయని తల్లి**

**ప్రమాదంలో మొత్తం 9మంది మృతి.. ఆరుగురు గల్లంతు**



**జబల్‌పూర్, మే 1: మీడియా టుడే**
భయపడకు నాన్నా.. నేనున్నా.. నీకేం కాదు.. నేను నిన్ను కాపాడుకుంటా.. అని ఆ తల్లి ధైర్యం చెప్పడానికి ప్రయత్నించిందేమో.. ఏదైనా అద్భుతం జరుగుతుందేమో, ఎవరైనా వచ్చి కాపాడుతారేమో అని చివరిశ్వాస వరకు ఎదురు చూసిందేమో.. తన ప్రాణాలను లెక్కచేయకుండా కొడుకును అదిమి పట్టుకొని, ప్రాణాలను వదిలేసింది ఆ తల్లి. మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్ జిల్లా బర్గి డ్యామ్‌లో పడవ మునిగిన ఘటనలో చనిపోయిన ఈ తల్లీకొడుకుల చిత్రం అందరినీ కలచివేస్తోంది. బర్గి డ్యామ్ నర్మదా నదిపై ఉంది. ఈ డ్యామ్ లో గురువారం సాయంత్రం ఓ పర్యాటక పడ`వ తుఫాను లాంటి బలమైన గాలుల కారణం గా తిరగబడింది. దీంతో,9మంది నీట మునిగి చనిపోయారు. ఆరుగురు గల్లంత య్యారు. నలుగురి మృతదేహాలను గురువా రమే వెలికి తీయగా, శుక్రవారం మరో ఐదు మృతదే హాలను బయటకు తీశారు. శుక్రవారం వెలికితీసిన ఐదు మృతదేహాల్లో ఈ తల్లి, ఆమె నాలుగేళ్ల కుమారుడు కూడా ఉన్నారు. వీరి ద్దరు ఒకరినొకరు గట్టిగా పట్టుకొని ఉన్న ఆ దృశ్యం అక్కడ ఉన్నవారికి కంటతడి తెప్పించింది.

# నీట్ పరీక్ష రేపే

**రాష్ట్రం నుంచి 73,084 మంది అభ్యర్థులు**

హైదరాబాద్, మే 1 మీడియా టుడే
దేశవ్యాప్తంగా వైద్య విద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత పరీక్ష (నీట్ యూజీ-2026) ఆదివారం జరగనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పరీక్ష నిర్వహణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసింది. గతేడాదితో పోలిస్తే ఈసారి అభ్యర్థుల సంఖ్యతోపాటు పరీక్ష కేంద్రాల సంఖ్య కూడా పెరిగింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరగనుంది. విద్యార్థులు నిర్ణీత సమయం కన్నా అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సివుంటుందని అధికారులు పేర్కొన్నారు.

# అవినీతి కోసమే ఎక్సెస్ టెండర్లు!

**అసెంబ్లీలో మేము చెప్పిందే ఇప్పుడు నిజమైంది**

**రేవంత్ చర్యలతో ప్రభుత్వానికి నష్టం: హరీశ్**



**హైదరాబాద్, మే 1 మీడియా టుడే**
కాంగ్రెస్ పెద్దలు తమ అవినీతి కోసం హ్యామ్ రోడ్లకు సంబంధించి అంచనా వేసిన విలువ కంటే అధిక ధరలకు (ఎక్సెస్) టెండర్లు వేయించారని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆధారాలతో సహా తాము చెప్పిందే ఇప్పుడు నిజమైందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల్లో 25 టెండర్లను అధిక ధరలకు కొందరికి కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించారు. ఆర్అండ్‌బీ శాఖలో రూ. 11 వేల కోట్లకు టెండర్ పిలిస్తే దానిని రూ. 15 వేల కోట్లకు, పంచాయతీరాజ్ శాఖలో రూ.6వేల కోట్ల టెండర్లను దాదాపుగా రూ. 8 వేల కోట్లకు కట్టబెట్టను న్నట్లు తెలిపారు. వీటిలో ఒకే కంపెనీకి 15 టెండర్లు దక్కనున్నాయని, ఆ వివరాలను త్వరలోనే ఆధారాలతో సహా బయట పెడతానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చర్యల వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ. 5 వేల కోట్ల మేర నష్టం కలగడమే కాకుండా రాష్ట్ర ప్రజలపై కూడా తీవ్రమైన భారం పడుతుందన్నారు.

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు !

**సీఎం చంద్రబాబు**

**తొలుత 15 నగరాల్లో ఈ అడ్డాల ఏర్పాటు: సీఎం**


**ఫోన్‌చేస్తే చాలు.. కార్మికులను పంపుతారు**

**కూటమి రాకతో ప్రజలకు స్వాతంత్ర్యం**

**కృష్ణా జిల్లాలో 'పేదల సేవలో' చంద్రబాబు**

**ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం**

**విజయవాడ, మే 1 : మీడియా టుడే**
రాష్ట్రంలో కార్మికులంతా గౌరవంగా జీవించేందుకు లేబర్ అడ్డాలను ఏర్పాటు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 15 నగరాల్లో ఈ అడ్డాలు నిర్మిస్తామన్నారు. అవసరమైన వారు ఫోన్‌చేస్తే ఇవి కార్మికులను సమకూరుస్తాయని చెప్పారు. రాబోయే రోజుల్లో వీటిని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారుస్తామన్నారు. మేడే సందర్భంగా కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం పమిడిముక్కలలో 'పేదల సేవలో' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చంద్రబాబు కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. ఈ అడ్డాలు ఇచ్చే ఫలితాలను పరిశీలించి రాష్ట్రమంతటా వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో 88 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారని తెలిపారు. వారంతా చిన్న, పెద్ద పరిశ్రమలు, షాపుల్లో పనిచేస్తున్నారన్నారు. కార్మిక సంక్షేమానికి ఏటా రూ.615 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఒకప్పుడు శారీరకంగా కష్టపడేవారని, ఇప్పుడు తెలివితేటలతో పనిచేయాలని సూచించారు. కార్మికుడి కొడుకు కంపెనీ ప్రారంభించే స్థితికి ఎదగాలని ఆకాంక్షిం చారు. ప్రపంచ స్థాయి ఆధునిక పనిముట్లు తీసుకొచ్చి త్వరలో అందజేస్తామన్నారు. కార్మికుల్లో నైపుణ్యం పెంచితే అదనంగా ఆదాయం వస్తుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 25 వేల మందికి శిక్షణ ఇస్తున్నామని.. రాబోయే రోజుల్లో మరింత మందికి శిక్షణ ఇస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక సంక్షేమ పథకాలకు జీవం పోశామన్నారు. 'నిర్మాణ రంగంలోని కార్మికుడు పెళ్లి చేసుకున్నా.. కార్మికుడి కుమార్తెకు వివాహం చేసినా రూ.25 వేలు ఇస్తున్నాం. ఎవరైనా కార్మికుడు చనిపోతే రూ.60 వేలు, అంత్యక్రియలకు తక్షణమే రూ.20 వేలు ఇస్తున్నాం. కార్మికుల కోసం అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలు, శ్రీ సిటీలో ఈఎస్ఐ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తాం. అమరావతిలోనూ ఈఎస్ఐ ఆస్పత్రిని నిర్మిస్తాం' అని హామీ ఇచ్చారు. వైసీపీ అధ్యక్షుడిపై ఆయన మండిపడ్డారు.



# కార్మిక శక్తికి బాసటగా నిలిచిన మేడే

## ఎవరో ఇస్తే వచ్చిన వరం కాదు కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని



**మీడియా టుడే మధిర:** శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం ఎవరు ఇస్తే వచ్చిన వరాలు కాదని చికాగో పట్నంలో కార్మికులు నెత్తురు చిందించి ప్రాణ త్యాగం చేసి సాధించుకున్నారని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడుల వలన కార్మికులను బానిసలుగా మార్చబోతుందని నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వేల వీరయ్య, సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక లోకానికి మార్గదర్శకంగా నిలిచిన మేడే సందర్భంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని ములుగుమాడు గ్రామంలో గల రైస్ మిల్ కార్మికులు సిఐటి జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో వర్కర్స్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని భీమవరం, మీనవోలు,బంజర, రామాపురం, వెంకటాపురం, మామునూరు, గుంటుపల్లి గోపవరం, పలుగ్రామాలలో సిఐటి పార్టీ జెండాను ఎగరవేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. మేడే సందర్భంగా మాట్లాడుతూ సంస్కరణల ముసుగులో మోడీ ప్రభుత్వం కార్పొరేటర్లకు ఊడిగం చేసే నాలుగు లేబర్ కోడ్లను తెరపైకి తెచ్చారని సిఐటి ఆధ్వర్యంలో కార్మికులు తిరగబడటం వలన ఆ ప్రయత్నాన్ని మానుకున్నారన్నారు. కష్టజీవుల ఆవేశాన్ని పోరాటంగా మార్చుకొని కార్మిక శక్తి చరిత్రను తిరగరాసి సాధించుకున్న వారి హక్కులను కబలిస్తే సహించేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికుల అణిచివేతకు ప్రతిఘటన సమాధానమని హక్కులు అడిగితే వచ్చేవి కాదని పోరాటాల ద్వారానే సాధ్యమన్నారు. కార్మికులు సాధించుకున్న హక్కులను నిలబెటుకోవాలంటే మౌనంగా ఉంటే సరిపోదని కార్మికులు మే డేను స్ఫూర్తిగా తీసుకొని పిడికిలి బిగించి ఐకమత్యంగా పోరాటాల ద్వారా ఏదైనా సాధించవచ్చునని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బసవయ్య, గంతాల నాగేశ్వరావు, సుధారాణి, పసాల జార్జి టెన్షన్, కుర్ర వెంకటరామయ్య, నక్క పుల్లారావు, లాల్,ఫకీర్, ఇమామ్, కన్నెబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# నేలకొండపల్లిలో ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

**నేలకొండపల్లిమే1మీడియాటుడే**

మే డే సందర్భంగా నేలకొండపల్లిలో శుక్రవారం ఐఎల్‌టియు సి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్ రావు అధ్యక్షతన మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నేలకొండపల్లిమార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు ఐ ఎన్ టి యు సి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికుల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలు చేసిందనికార్మికుల కోసం కర్షకుల కోసంఅనేకసంక్షేమ పథకాలు తీసువచ్చి పేద ప్రజల సంక్షేమం.కార్మికుల కోసం పని దినాలు ఎనిమిది గంటలుగా తగ్గించి కార్మికులకోసంఈఎస్ఐ లాంటి బీమా సంస్థలను ఏర్పాటు చేసిందనిఅన్నారు .ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకన్న. అధికారప్రతినిధి బచ్చలకూరి నాగరాజు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ. కాంగ్రెస్ నాయకులు కుక్కల హనుమంతరావు బీసీ సెల్ మైనార్టీ అధ్యక్షుడు



వెంకటేశ్వర్లు. షేక్ కాజా మియా. సర్పంచ్ కుక్కలనరేష్.పసుపులేటిఉపేందర్. ఏడుకొండలు. రెడ్డి మల్ల బాబు రెడ్డి.జంగం లక్ష్మీనారాయణ.కొండ ఉపేందర్. వాసు.వినోద్. లింగయ్యరోహిత్. సుభాన్. రామకృష్ణ. కడియాలనరేష్. ముక్కంటి. మదర్. తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## హెచ్ యన్ ఎస్ బ్రదర్స్



**మీడియా టుడే గరిడేపల్లి మే1:**
ఈరోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో ఈరోజు గారకుశీట తండా ప్రాథమిక పాఠశాలలో పరెడ్డిగూడెం కొండయ్య గూడెం గానుగబండ కలమలచెరువు గ్రామస్తులతో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కంటి వైద్య శిబిరంలో గ్రామంలో ఉన్న ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు వచ్చి కంటి వైద్య శిబిరంలో పాల్గొన్నారు సుమారు 60 మంది పాల్గొని 16 మంది కంటి ఆపరేషన్లు చేయాలని డాక్టర్లు గుర్తించారు వేసవికాలంలో ఇలాంటి ఉచిత శిబిరాలను వినియోగించుకోవాలని ముందు ముందు కూడా హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలతో మీ ముందుకు వస్తామని వారు అన్నారు కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతకాయల చామంతి క్యాంపు కోఆర్డినేటర్ సరికొండ రామలింగరాజు హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ సభ్యులు సామాజిక సేవాకర్త గుగులోతు నరేందర్ నాయక్ సందీప్ నాయక్ బచ్చలకూరి కోటయ్య వెంకట్రాం నాయక్ నందా నాయక్ లకుపతి సక్రు గన్నోజు సత్యనారాయణ చారి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు రూ. 7.20 లక్షల ఎల్ ఓ సీ లు అందజేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 1 :**
సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంకు చెందిన పలువురు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్రమంలో లబ్ధిదారులకు మొత్తం 7.20 లక్షల రూపాయల విలువైన ఎల్‌ఓసి (గూజ) చెక్కులను ఎమ్మెల్సీ అంజిరెడ్డి పంపిణీ చేశాం. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రాజశేఖర్ రెడ్డి , జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శ్రీ ప్రతాప్ రెడ్డి , కో ఆప్షన్ మెంబెర్ శ్రీ నర్సింగరావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న సామాన్యులకు ఎల్‌ఓసి ఒక గొప్ప వరం. అత్యవసర సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయి. నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుక

## వ్యవసాయ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి

**మీడియా టుడే గరిడేపల్లి మే1:**
గరిడేపల్లి మండల కేంద్రంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపరిచిందని వారు ప్రవేశపెట్టిన మూడు కార్మిక చట్టాలు ఉపసరించుకోవాలని కోరారు లేని పక్షాన ప్రజలు వారికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు . గరిడేపల్లి గ్రామ సీనియర్ కార్మిక నాయకులు ఎర్రవెల్లి నరసింహ జెండా ఆవిష్కరించరూ, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, వీరయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, ధనయ్య గౌడ్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు,మండల ఉపాధ్యక్షుడు పెండెం వెంకట్ రాములుగౌడ్,, రాజ్ మహమ్మద్, సీనియర్ నాయకులు కానుగు నగేష్ , ప్రధాని వీరస్వామి, యడవల్లి రామక్రిష్ణ ,వేణు, చిట్యాల లింగయ్య, నాగయ్య, రెబ్బ సురేష్, పెండం పాపయ్య, పెండం కాశయ్య , ట్రాక్టర్ డ్రైవర్ కార్మికులు, కార్మిక నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.




# నేలకొండపల్లిలోమేడేజెండాను ఎగరవేసిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షుడునాగులు మీరా

**నేలకొండపల్లి మే1మీడియాటుడే**



మేడేసందర్భంగానేలకొండపల్లిలో ప్రవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాను ప్రవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షులునాగులు మీరాఎగరేశారు. ఈకార్యక్రమంలోవీసంశ్రీనివాసరావు ఎస్.కె మదర్.జి స్వామి. ఏ.వీరస్వామి .భూపతిరెడ్డి.శ్రీనివాసరావు. ఉపేందర్. వీరబాబు.దేవరాజు. నాగేశ్వరావు. శంకర్ సింగ్ రైతులు రాఘవాచారి .జానీమియా. వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

# నేడుబోదులబండగ్రామంలోజరిగే ప్రజాదర్బార్నుజయప్రదంచేయండి

## బోదులబండగ్రామపంచాయతీ సర్పంచ్ కట్టెకోల నాగార్జున



నేడు(శనివారం)మధ్యాహ్నం 3 గంటలకు బోదులబండగ్రామంలో జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బోదుల బండ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్టెకోల నాగార్జున కోరారు. శుక్రవారం ఆయనమీడియాటుడే ప్రతినిధితో మాట్లాడుతూ.ముఠాపురం,రాజేశ్వరపురం ,శంకరగితండా, పైనంపల్లి, చెన్నారం, కొరట్లగూడెం ,బోదులబండ ,మంద్రాజుపల్లి, సుర్దేపల్లి,రామచంద్రాపురం,కొత్తకొత్తూరు ,తిరుమలాపురంగ్రామాలకు సంబంధించిన ప్రజలు తమసమస్యలు పరిష్కారమే లక్ష్యంగాజరిగే ప్రజాదర్బార్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నాని నాగార్జున చెప్పారు. ఆయాగ్రామాల ప్రజలు, నేలకొండపల్లి మండలకాంగ్రెస్పార్టీనాయకులు, కార్యకర్తలు,అనుబంధసంఘాలనాయకులు,గ్రామపంచాయతీసర్పంచ్లు, మాజీప్రజాప్రతినిధులు సకాలంలో హాజరైకార్యక్రమాన్ని జయప్రదంచేయాలని నాగార్జునకోరారు. ఈకార్యక్రమానికి మంత్రిపొంగులేటితో పాటువివిధశాఖలఅధికారులుహాజరవుతారని ఆయన చెప్పారు. బోదుల బండ తదితర గ్రామాల చెందిన ప్రజలు తమ సమస్యలనుమంత్రి దృష్టికితీసుకువెళ్లాలనిఆయనచెప్పారు.

# వివాహవేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యేకందాళ ఉపేందర్ రెడ్డి

**నేలకొండపల్లి మే1 మీడియట్ డే**



నేలకొండపల్లి మండల పరిధిలోని రాయిగూడెం గ్రామానికి చెందిన ప్రతానపు నాగేశ్వరరావు–పుష్పమ్మ కుమారుడు(శ్రీను శ్రీ పూజిత)ల వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించినపాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండలఅధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య. నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి. నాయకులుషేక్ హుస్సేన్.పార్టీనాయకులుకార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

# బుద్ధుని బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం లింగాల.గుంతేటి

**నేలకొండపల్లిమే1మీడియాటుడే**



గౌతమ బుద్ధుడు జయంతి సందర్భంగా అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్.సామాజిక ఉద్యమ నేత గుంతేటి వీరభద్రం. బుద్ధుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారుఈసందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు తన రాజ్యాన్ని రాజరికపు సౌఖ్యాలను వదిలి ప్రపంచ మానవాళికి ధర్మాన్ని సత్యాన్ని న్యాయాన్ని ప్రేమ ను అందించి ఆచరించి ప్రపంచ మానవాళికిఆదర్శనీయులయ్యారని ప్రతి ఒక్కరూ బుద్ధుడు బోధనల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కత్రం పుష్ప రాజ్ రామాల భాస్కర్ కెనాగేశ్వరరావు సునీత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక విజయానికి సంకేతంమేడే

## చెరువు మాదారం క్రాస్ రోడ్లో

## జెండావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



నేను కొండపల్లి మండల పరి ధిలోని చెరువు మాదారం క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం మే డే సందర్భంగా బి ఆర్ యస్. బి ఆర్ టి యు జెండాలని పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి ఎగరవేశారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ హక్కుల సాధనకు పోరాడిన కార్మికుల శ్రమను గౌరవిద్దామని కందాళ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడేవర్ధిల్లాలి. కెసిఆర్ నాయకత్వంవర్ధిల్లాలి కందాళ ఉపేందర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బి.ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య. పార్టీకార్యదర్శి యేన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, తిరుమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్, చెరువు మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య,మండల నాయకులు మరికంటి రేణుబాబు,అనగానినరసింహారావు, ఎస్ కె హుస్సేన్,లింగం యలమంద, కనకప్రసాద్, మదాసు ఆదాం, సోడేపొంగు ప్రశాంత్,సిద్దు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ రైతులకు కీలక ఉత్పత్తుల పంపిణీ చేసిన కే.వి.కే- గడ్డిపల్లి శాస్త్రవేత్తలు



**మీడియా టుడే గరిడేపల్లి మే1:**
ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తున్న రైతులకు కీలక ఉత్పత్తుల పంపిణీ చేసినట్లు కే.వి. కే – గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జీ డి.నరేష్ తెలిపారు. శుక్రవారం నాడు కెవికె గడ్డి పల్లిలో రైతులకు కీలక ఉత్పత్తుల పంపిణీ చేసి తదుపరి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ భారత ప్రభుత్వము వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు అటారి హైదరాబాద్ వారి సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ, ప్రదర్శన మరియు అవగాహన కార్ర్యమాలు నిర్వహిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో దేశీ అవులను కలిగి ఉన్న ఎంపిక చేసిన పది మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంలో జీవామృత తయారీకి , నీమస్త్రం, బ్రహ్మాస్త్రం మొదలగు వాటి తయారీకి కావలసిన 200 లీటర్ల ప్లాస్టిక్ డ్రమ్ములు, పోర్టబుల్ వర్మీ బెడ్స్, దశ పత్ర కషాయం, పంచగవ్య, నీమాస్త్రం, అగ్నిస్త్రం ప్రతిది 20 లీటర్లు చొప్పున. పది మంది రైతులకు అందజేయడం జరిగింది. ప్రకృతి వ్యసాయం చేపట్టే రైతులను సంగటితం చేసి మార్కెటింగ్ అవకాశాలపై కూడ తగు సూచనలు సలహాలు అందిస్తూ తోడ్పడుతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు డి.నరేష్, డ ఎ.కిరణ్, మరియు రైతులు శేషు కుమార్, వెంకట్ రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీత నాదెళ్ల బాలకృష్ణ

**:నాదెళ్ల బాలకృష్ణ సేవా కార్యక్రమాల వలన అవార్డులు**

**కోదాడ, మే 01 ( మీడియా టుడే)–:**



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ రూరల్ లో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నాదెళ్ల బాలకృష్ణ ను శ్రమశక్తి అవార్డు కు ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డు రవీంద్ర భారతి హైదరాబాదులో కార్మిక మంత్రి వివేక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం నాదేళ్ళ బాలకృష్ణ మాట్లాడుతూకష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటూ మీ ఆలోచనలకు నిరంతరం పదును పెడుతూ ఇటు సంస్థని అటు సంఘాన్నే కాకుండా సమాజా అభివృద్ధికి కూడా నిరంతరం పాటుపడి నందుకుగాను నా శ్రమను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం శ్రమ శక్తి అవార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ అవార్డు నాకు ఇంకా మరింత బాధ్యతను పెంచిందని ఆ బాధ్యతను నిర్వర్తించడంలో వెనకడుగు వేయనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ అవార్డు నన్ను వరించడానికి సహకరించిన తోటి ఉద్యోగస్తులకు, కన్స్యూమర్స్ కు, మిత్రులకు, కుటుంబ సభ్యులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# నూతన కో-ఆప్షన్ సభ్యులు నర్సింగ్ రావును సన్మానించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 1 :**
జిన్నారం మున్సిపాలిటీ ఎన్నికైన నూతన కో–ఆప్షన్ సభ్యులు నర్సింగరావు సంగారెడ్డి జిల్లా రామచంద్ర పురంలోని ఎమ్మెల్సీ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్సీ అంజిరెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంజిరెడ్డి మాట్లాడుతూ జిన్నారం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కో–ఆప్షన్ సభ్యుడిగా కీలక పాత్ర పోషించాలని, ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి పాలకమండలితో కలిసి పని చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో ముందుండాలని సూచించారు.

# రసాయన శాస్త్రంలో నగరపు లక్ష్మీకుమారికి పీహెచ్.డీ.



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే మే 1 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నగరపు లక్ష్మీకుమారి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్లోఫరాబైన్, డెసిటాబైన్, బెలినోస్టాట్, బోర్టెజోమిబ్ తయారీలో కీలక మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐ) సంశ్లేషణకు అధునాతన విధానాల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ కుమారి చేసిన డాక్టరల్ పరిశోధన, కీలకమైన ఔషధ మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) సంశ్లేషణ కోసం వినూత్న, సమర్థవంతమైన వ్యూహాలను అందిస్తుందన్నారు. ఈ అధ్యయనం తేలికపాటి చర్య పరిస్థితులలో తక్కువ ఖర్చుతో కూడిన కారకాలను వినియోగించడం ద్వారా, పారిశ్రామిక వినియోగానికి అనువైన వేగవంతమైన, అధిక దిగుబడినిచ్చే, విస్తరించదగిన ప్రక్రియలను సూచిస్తోందని తెలిపారు. డాక్టర్ కుమారి పరిశోధన, క్యాన్సర్ నిరోధక మందుల అభివృద్ధికి గణనీయమైన అవకాశాలను అందించే ఆచరణాత్మక, పారిశ్రామిక–ఆధారిత సంశ్లేషణ పద్ధతులను పరిచయం చేస్తుందన్నారు. ప్రాణాలను కాపాడే ఈ చికిత్సా విధానాల తయారీలో ఎదురయ్యే కీలక సవాళ్లను పరిష్కరించడం ద్వారా, ఆమె పరిశోధన ఔషధ రసాయన శాస్త్రం, ఔషధ తయారీ రంగాలలో పురోగతికి గణనీయంగా దోహదపడ ుతుందని వెల్లడించారు. డాక్టర్ లక్ష్మీకుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ కుమారి సాధించిన ఈ విజయం ఆమె అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుందని, క్యాన్సర్ చికిత్సల భవిష్యత్తుకు ఒక విలువైన తోడ్పాటును అందిస్తుందన్నారు.

# వంగూరి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**హాలియా టౌన్, నల్లగొండజిల్లా మీడియా టుడే**
వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని బాటసారుల దాహం తీర్చటానికి అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శుక్రవారం మే డే ఒకటిన అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగూరి సమిత పుట్టినరోజు సందర్బంగా తన తండ్రి వంగూరి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణి చేయటం జరిగింది. అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రానికి రోజురోజుకి ఆదరణ లభిస్తుంది. పుట్టినరోజు, పెళ్లిరోజులు ఇలా ముఖ్యమైన సందర్భాలలో దాతలు ముందుకొచ్చి బాటసారులకూ, ప్రయాణికులకూ దాహం తీర్చుటకు చల్లటి నీటితోపాటు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. చలివేంద్రం నందు మజ్జిగ పంపిణి కార్యక్రమంలో యండి. గౌస్ బాబ,ఎస్.కె. జానీ బాబ (బీరువాల షాప్),యాసిన్, యండి. అబ్రార్ (రిపోర్టర్) తదితరులు పాల్గొన్నారు.




# హమాలీలతో కలసి "మే డే" వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**-కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :–**
బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వైరా మండలం, సిరిపురం గ్రామంలో హమాలీలతో కలిసి మే డే వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తానను రెండు సార్లు ఖమ్మం ప్రజలు ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిన సందర్భంలో కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలపై లోక్‌సభలో పలుమార్లు గళమెత్తినట్టు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కార్మికుల శ్రమతోనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ప్రతి కార్మికుడి కష్టం దేశ అభివృద్ధికి పునాది అని చెప్పారు. కార్మికులకు సముచిత వేతనాలు, భద్రతా చర్యలు కల్పించడం అత్యంత అవసరమన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావాలని, కార్మికుల కుటుంబాల అభ్యున్నతికి విద్య, ఆరోగ్య రంగాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో కూడా కార్మికుల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్ రావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నాయకులు కామినేని శ్రీనివాసరావు చుంచు విజయ్, అయోధ్య మేదరమెట్ల రాము, వెంకటయ్య, శ్రీనివాసరావుల తో పాటు గ్రామ పెద్దలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవం మే డే శ్రామిక శక్తికి వందనం

**మీడియా టుడే గరిడేపల్లి మే1:**
గరిడేపల్లి మండల కేంద్రంలో ఈరోజు సిఐటియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం దోసపాటి బిక్షం అధ్యక్షతన జరిగినది సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య గారు సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించినారు ఈ కార్యక్రమాన్నిదేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ కార్మికులు తన హక్కులను రక్షించుకోవడం కోసం 140 సంవత్సరాలుగా పోరాడుతున్న పాలకులు తమ చేతిలో బలం ఉందని చెప్పేసి పార్లమెంటులో బిజెపి ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటులో లేని సమయంలో 44 కోళ్లను రద్దుచేసి నాలుగు కోళ్లను తీసుకొచ్చి కార్మిక వర్గంపై చెలగాటమారుతుందని అన్నారు భారతదేశ వ్యాప్తంగా కార్మికులు ఒకటై కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని బిజెపి కి కాలం చెల్లి రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని యాకూబ్ అన్నారు అనంతరం సిఐటియు జెండాను జిపి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబటి బిక్షం ఏనాల సోమయ్య తుమ్మల సైదయ్య బి శ్రీనివాస్ దోసపాటి సుధాకర్ బిక్షం రాయిరాల శ్రీనివాస్ మీసాల మట్టయ్య యూనియన్ నాయకులు అమరవరం శ్రావణ్ కుమార్ గోపగాని సత్యమన్న రావుల వెంకన్న ఎల్లవల నారాయణ బి రామారావు శ్రీలక్ష్మి సరిత ఉమా జయమ్మ పోలేపల్లి బువ్వమ్మ మహేష్ జక్కుల నాగేశ్వరరావు సిద్దయ్య మండల సైదులు సారెడ్డి సైదిరెడ్డి పందిరి వీరారెడ్డి పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్ ల రద్దుకై పోరాటం చేయాలి

**సీపీఎం**

**నిడమనూరు మండలం నల్లగొండ జిల్లా 01/05/26 మీడియా టుడే**
ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, ప్రజావ్యతిరేక చట్టాలకు, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్,సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. నిడమనూరు మండల కేంద్రంలో వివిధ రంగాల సంఘటిత రంగ కార్మికులతో కలిసి సిఐటియు, సిపిఎం జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని, శ్రమ దోపిడికి, సామ్రాజ్యవాద పెట్టుబడిదారు దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా 1886 సంవత్సరంలో పెట్టుబడిదారులకు కార్మికుల కు మధ్య జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలర్పించారని వారన్నారు. ఆ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కార్మిక హక్కులు చట్టాలు చేయబడ్డాయని నేడు వాటిని అన్ని కార్మిక సంఘాలు ఆ ఫలాలను అనుభవిస్తున్నారని మరికొన్ని సాధించుకోవడానికి కార్మికులు ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తున్నారని వారు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను,నిరంకుశంగా వివరిస్తూ నాడు సాధించుకున్నా ను చట్టాలను కాలరాస్తూ కొత్తగా నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకొచ్చిందని దాని ద్వారా కార్మిక హక్కులన్నీ కాలరాయపడుతున్నాయని అన్నారు. సమ్మెకు కనీస వేతన హక్కు ప్రశ్నించే తత్వాన్ని పూర్తిగా చంపివేయలని మోడీ ప్రభుత్వం నియంతలాగా వ్యవహరిస్తుందని,తిరిగి మళ్లీ 12 గంటల పని విధానాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దానికి వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకోవడంలో కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు మే డే ఎర్రజెండా సొత్తు అని కార్మికులంతా ఎర్రజెండా పక్షాన వాడవాడల గ్రామ గ్రామాన పల్లె పల్లె న మేడే వారోత్సవాలు నిర్వహించాలని వారు కోరారు. అనంతరం సిపిఎం మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య జయంతి నీ ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి, ఆకారపు నరేష్,కుంచెం శేఖర్, వింజమూర్ శివ,మలికంటి చంద్రశేఖర్,ముత్యాల కేశవులు, నల్లబోతు సోమయ్య,బొడ్డు లింగయ్య,కోదండ చరణ్ రాజు, గుత్త శ్రీనివాస్ రెడ్డి,యాదయ్య, మణెమ్మ,అంజమ్మ,వెంకటమ్మ, ధనమ్మ, మౌనిక,ఆది మల్ల క్రాంతి,కోటేష్,విష్ణు,వింజమూరు పుల్లయ్య,వింజమూరి రామచంద్రు, మైసయ్య, సాంబయ్య,నర్సింహోలి తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాల అమలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 1, 2026:** కార్మిక సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మే డే వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ దుర్గం క్రాంతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్మికుల సంక్షేమంలో భాగంగా మే డేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల దినోత్సవం ప్రతి కార్మికుడు గర్వపడవలసిన రోజు అని, జిల్లాలోని అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ప్రమాద రీత్యా మరణించిన 102 కార్మికుల కుటుంబాలకు సుమారు 60 కోట్ల రూపాయలు, సహజ మరణం పొందిన 223 కార్మికుల కుటుంబాలకు సుమారు 24 కోట్ల రూపాయలు, పెళ్లి ప్రోత్సాహం కింద 993 మందికి సుమారు 30 కోట్ల రూపాయలు, ప్రసూతి ప్రోత్సాహం కింద 1 వేయి 646 మందికి సుమారు 49 కోట్ల రూపాయలు, దివ్యాంగత్వం పొందిన వారికి సుమారు 68 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు మే డే వార్షికోత్సవంలో భాగంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతుందని, నైపుణ్యం లేని కార్మికుల నైపుణ్యం పెంపొందించేందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని కార్మికుల భద్రత, హక్కులను కాపాడడం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో త్వరలోనే ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని, అసంఘటిత కార్మికులు చనిపోతే వారి కుటుంబానికి ఇచ్చే నగదును 15 లక్షల రూపాయలకు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సింగరేణిలోని ఒప్పంద కార్మికులకు 5 వేల రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందని, 2 లక్షల 50 వేల రూపాయల లోపు ఆదాయం ఉన్న సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆహార భద్రత, విద్య ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వ పథకాలు రూపొందించడం జరిగిందని, ప్రభుత్వం కార్మికులకు, రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అనంతరం కార్మిక శాఖకు చెందిన బి.సత్యనారాయణ, ఉపాధి కల్పన క్రింద వై. రమేష్ (ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్) , ఉత్తమ ఎస్టాబ్లిష్మెంట్ క్రింద ఓరియంట్ సిమెంట్-దేవాపూర్, ప్రత్యేక కేటగిరీ (బాల కార్మిక) క్రింద శివాజీ (7 తరగతి విద్యార్థి, జడ్.పి.హెచ్.ఎస్. టేకుల బస్తి, బెల్లంపల్లి) లకు అవార్డులు అందజేశారు. తదనంతరం జిల్లాలోని 16 మండలాలకు ఏం ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనుల కోసం పంచాయతీరాజ్ ఁ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మంజూరు చేసిన కంప్యూటర్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 1, 2026:** వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, హాజీపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల



బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల జూనియర్ కళాశాలకు అరబిందో అండ

## - మరిన్ని తరగతి గదులు నిర్మాణం



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే,మే 1:** సంగారెడ్డి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధికి మరోసారి ఔషధ సంస్థ అరబిందో ఫార్మా ముందుకు వచ్చింది. ఎమ్మెల్యే జగ్గారెడ్డి వినతి మేరకు అదనపు తరగతి గదులు, ఆడిటోరియం నిర్మాణానికి అంగీకరించింది. ఇప్పటికే గతంలో రూ. 6 కోట్ల వ్యయంతో వెయ్యి మంది విద్యార్థులకు సరిపడా జి ప్లస్ వన్ భవనాన్ని నిర్మించిన అరబిందో ఫార్మా, ఇప్పుడు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మరో దశ అభివృద్ధి పనులకు సిద్ధమైంది. మరిన్ని 1000 మందికి అవకాశంసంగారెడ్డి మాత్రమే కాకుండా నారాయణఖేడ్, వికారాబాద్, బాన్స్వాడ, పరిగి, జహీరాబాద్ ప్రాంతాల నుంచి విద్యార్థులు ఈ కళాశాలలో చేరుతున్నారు. అయితే సౌకర్యాల కొరత కారణంగా అడ్మిషన్లను పరిమితం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను కళాశాల ప్రిన్సిపాల్ సునీత, ఎమ్మెల్యే జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన అరబిందో చైర్మన్ నిత్యానంద రెడ్డిని సంప్రదించారు. 17 కొత్త తరగతి గదులు– ఆడిటోరియం షెడ్లు జగ్గారెడ్డి విజ్ఞప్తి మేరకు అరబిందో ఫార్మా మరో 17 తరగతి గదులు, ఆడిటోరియం షెడ్ నిర్మాణానికి ముందుకొచ్చింది. ఈ పనుల కోసం అవసరమైన సీఎస్ఆర్ నిధులు కేటాయించనుంది. ఈ నేపథ్యంలో జగ్గారెడ్డి, నిర్మలతో కలిసి అరబిందో డైరెక్టర్ సదానంద రెడ్డి కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ సునీతతో సమావేశమై ఖాళీ స్థలంలో మూడు అంతస్తుల్లో తరగతి గదులు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో పనుల ప్రారంభంభవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు తీసుకుని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అరబిందో ప్రతినిధులు వెల్లడించారు. ఈ అదనపు గదులు అందుబాటులోకి వస్తే మరో వెయ్యి మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించవచ్చని ప్రిన్సిపాల్ సునీత ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నిర్మలతో పాటు అరబిందో యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, నాయకులు సంతోష్, కిరణ్ గౌడ్, కౌన్సిలర్లు మహేష్, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.



# విద్యా నికేతన్ హై స్కూల్ SSC టాపర్లను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 1 :** జెపి కాలనీ డివిజన్ లోని విద్యానికేతన్ హై స్కూల్ లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అభినందించారు. విద్యా నికేతన్ హై స్కూల్ చారిత్రాత్మకంగా ఎస్ఎస్ సీ పబ్లిక్ పరీక్షలు మార్చి 2026లో 100% ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల రాజ టాపర్లను ఎమ్మెల్యే అభినందించి, సన్మానించారు. విద్యార్థులు మరిన్ని ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. విద్యార్థుల అద్భుత ప్రతిభను ప్రశంసించారు. శతశాతం ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల కృషిని కొనియాడారు. అంబిక 574/600, డి. రూపేష్ 564/600, ఎన్.నవ్యశ్రీ 564/600, వి.జశ్వంత్ 563/600, ఎం.మౌనిక 557/600, జువేరియా 556/600 లు టాపర్లుగా నిలిచారు.

# కార్మిక, కర్షక సోదరులకు (మే డే ) శుభాకాంక్షలు

## పటాన్ చెరు మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 1 :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపల్ చిట్కుల్ జిటిఎన్ పరిశ్రమ వద్ద, పాశమైలారం పరిశ్రమిక వాడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఈ టీ ఈ హ్యామండ్ పవర్ సొల్యూషన్స్ కార్మికులతో కలిసి పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడిల శ్రీకాంత్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పరిశ్రమల ప్రగతికి కార్మికుల కష్టపడే నైజం, అంకితభావం ప్రధాన శక్తి అని అన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, యాజమాన్యం సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్మిక సంక్షేమమే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిటిఎన్ జనరల్ సెక్రటరీ సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నరేష్, క్యాషియర్ నాగేంద్ర, యూనియన్ సభ్యులు కె.శ్రీను, పీఎస్ శ్రీను, జీతయ్య, పి ఈ టి ఈ జనరల్ సెక్రటరీ శివ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ కే.రవి, జాయింట్ సెక్రటరీ వి.ఎస్ కుమార్, ట్రెజరర్ వి.మాధవ చారి, పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు

## మేడే ఒక చారిత్రాత్మక దినం : సర్పంచ్ దున్నా శ్రీనివాస్




**నడిగూడెం, మే 01(మీడియా టుడే):** మేడే ఒక చారిత్రాత్మక దినం మని కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి ప్రపంచవ్యాప్తంగా కార్మిక లోకానికి కొత్త వెలుగులు అందించిన రోజు అని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా వాడ వాడన మేడే ఉత్సవాలను కార్మిక వర్గాలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఆటో యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో జెండా ఎగరేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజల శ్రమను రోజుల తరబడి దోసుకుంటున్న సమయంలో మేము మనుషులమే ఈ చాకిరీ మేము చేయలేము అంటూ పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా వదిలి కార్మికులోకం కోసం విజయం సాధించిన గొప్ప దినమే మేడే అని అన్నారు. కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక సోదరులందరూ ఐక్యంగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాడాలని తెలిపారు. కార్మికులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని వారికోసం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ కార్మిక యూనియన్ ల అధ్యక్షులు మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్,,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు గుండు మహేందర్ ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్, నాయకులు షేక్ జలీల్, ఆటో యూనియన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంటేపంగు సైదులు, కార్మికులు చిలక శ్రీను,మామిడి రాము,దాసరి నాగేశ్వరరావు,సీమ సుధాకర్,గంటేపంగు రమేష్, తదితరులు పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



**మోతె మే 01 (మీడియా టుడే)–:**
మోతె:మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎర్ర జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాదిమంది కార్మికులు 8 గంటల పని దినం కావాలని పోరాటాలు నిర్వహించారని అన్నారు. చికాగో నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తితో అనేక దేశాల్లో కార్మిక వర్గ పోరాటాలు ఉధృతంగా జరిగాయని అన్నారు. శ్రామిక వర్గ విముక్తి మార్గానికి ఎర్ర జెండా మార్గదర్శకమని ఆమె అన్నారు. కార్మిక వర్గం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది ఎర్రజెండా మాత్రమే నని అన్నారు. నాటి మేడే అమరవీరుల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పై దాడి కొనసాగుతుందన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం యావత్ కార్మిక వర్గం పొట్ట కొడుతుందని అన్నారు.కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వంపై మేడే అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని అన్నారు ఆనాడు అమెరికా దేశంలో చికాగో పట్టణం హే మార్కెట్లో వేలాదిమంది కార్మికులు రోజుకు 18 పని గంటలు వద్దని పెద్ద ఎత్తున సమ్మె చేస్తుంటే ఆనాడు ఉన్న పాశవిక ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి వేలాది మంది కార్మికులను పొట్టన పెట్టుకుందని అన్నారు ఆ కార్మికుల రక్తం నుంచి వచ్చిన జెండేనే ఈ ఎర్రజెండా అని అన్నారు అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో రోజుకు 18 గంటల పని వేళలు మార్చాలని నిరసనలు చేపట్టిన పోరాట ఫలితంగా 8 గంటల పని వేళలు వచ్చాయని గుర్తు చేశారు కానీ నేడు దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోర్టు చట్టాలను తెచ్చి రోజుకు 12 గంటల పని వేళలు తీసుకువచ్చే విధంగా చట్టాలు చేశారని కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కును కాల రాస్తున్నాయని కనీస వేతనం అమలు చేయట్లేదన్నారు దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు పరం చేస్తున్నాయని కార్పొరేట్ శక్తులకు రాయితీలుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు కార్మికులను కులాల పేరుతో మతాల పేరుతో విభజిస్తున్నారన్నారు కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం పై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మిక,కర్షక ఐక్యతతోనే ఈ దేశంలో సమసమాజ నిర్మాణం జరుగుతుందని అందుకోసం ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిట్యాల రవిచంద్ర, జలగం తిరుపతయ్య, స్కైలాబ్, పరశురాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొత్తపెల్లి కృష్ణ, సిపిఎం మండల నాయకులు బూడిద లింగయ్య, గుంట గాని ఏసు, చర్లపల్లి మల్లయ్య, మేకల ఉపేందర్, కొండ భాస్కర్, మేకల పుష్ప, చెరుకు శ్రీను, షేక్ జహీనాభి, బొర్రాజు వెంకన్న, నాగం మల్లయ్య, ఎలిగి రెడ్డి వెంకట్ రెడ్డి, బానోతు లచ్చిరాం, కక్కిరేణి సత్యనారాయణ, సోమ గాని మల్లయ్య, ఎర్ర బోయిన మల్సూర్, పొడపంగి ఈదయ్య తదితరులు పాల్గొన్నారు .

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య

**మునగాల మే 01 (మీడియా టుడే)–:**
మునగాల మండల కేంద్రంలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలలకు మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలను వివరించడం జరిగింది. అదేవిధంగా మహిళా చట్టలపై అవగాహనా అవసరం అని పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసినట్లయితే పోక్సో చట్టం ద్వారా కేసు నమోదు చేస్తారని గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన భాద్యత అందరిపై ఉందని తెలియచేసారు గ్రామ బాల్య వివాహ నిర్మూలనపై సర్పంచ్ గారిచే కమిటీ ఏర్పాటు చేయబడుతుందని కాబట్టి సర్పంచ్ బాల్య వివాహాలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. మహిళలు ఆర్థికంగా ఎదిగినపుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రానించాలని అన్నారు. మరియు గర్భస్థ లింగ నిర్ధారణ చేసి ఆడపిల్లలను చంపడం నేరమని అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి అన్నారు అక్రమ దత్తతలు కూడా ప్రోత్సహించవద్దు అని దత్తత కావలసిన వారు ప్రభుత్వం ద్వారా కారా వెబ్సైటు లో కానీ బాల రక్షణ సమితి వారి ఆధ్వర్యంలో తీసుకోవాలని సూచించారు అదేవిదంగా మహిళలకు గృహహింస మరియు వేధింపులకు గురి ఐతే సఖి కేంద్రాన్ని వెళ్ళవచ్చు అని అక్కడ ఐదు సర్వీసులతో మహిళలకు సహాయం అందిస్తారని చెప్పారు.




తదుపరి గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఇలాంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని. ముఖ్యంగా మహిళలు . ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా. ఎదగాలని. ఏదైనా సమస్యలు ఇబ్బందులు. వివక్షకు గురైనప్పుడు. ధైర్యంగా. ఎదుర్కొవాలని. చట్ట ప్రకారం. న్యాయ స్థానముల ద్వారా. న్యాయం పొందవచ్చని .. అలాగే. వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని .. అధికారులు తాత్సారం చేయకుండా . వారికి సత్వర న్యాయం చేసి. వారికి అండగా నిలవాలని. అలాగే మహిళలకు. పూర్తిస్థాయిలో రక్షణ కల్పించేలా. చర్యలు చేపట్టాలని. అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్. పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, భవ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ముతయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు .ఉద్యోగ విరమణ పొందిన వారుఆర్. నాగేశ్వర్ రావు, ఎస్ ఐ (వి ఆర్) ఖమ్మంటి.వెంకటేశ్వర్ రావు, ఎస్ ఐ, ట్రాఫిక్, ఖమ్మం.డి. వేణుగోపాల్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ, ఖమ్మం.ఎన్. శ్రీనివాసరావు, ఎ ఎస్ ఐ, ఉమెన్ పి ఎస్.ఆర్ వి వి .బ్రహ్మ చారి, ఎ ఎస్ ఐ, కల్లూరు పీఎస్.ఎం. సత్యనారాయణ, ఎ ఎస్ ఐ ఎం వి. బంజర్.ఎం డి. యాసిన్ మియా, హెచ్ సి, ఖానాపురం హవేలిఎస్.లోకమ్మ (హోంగార్డ్)మహబూబ్ సుభానీ (హోంగార్డ్)డి.వీరస్వామి (హోంగార్డ్)ఎం.బాబు (హోంగార్డ్)కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, సురేష్, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హోంగార్డ్ కంపెనీ కామాండర్ ఈ వెంకటేశ్వర్లు, డి రమేష్ ,డి రవి , సిహెచ్. నాగరాజు, హోంగార్డ్ ఆఫీస్ నాగరాజు తదితర హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నేత కు మాజీ ఎంపీ నామ పరామర్శ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : జిల్లా ప్రజల కోసమైనా, తనను నమ్ముకున్న వారి కోసమైన ఎప్పుడు ముందు వుండే బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీలో ఒక నాయకుడు గాని కార్యకర్త గాని ఆపద వస్తే ఏ విధంగా స్పందిస్తారో అనే విషయం ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. బీఆర్ఎస్ నాయకులు, తల్లాడ మండలం ముద్దనూరు వాస్తవ్యులు అంబేద్కర్ ఇటీవల బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ నామ శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఐసీయూలో ఉన్న అంబేద్కర్‌ను పరామర్శించారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకొని వైద్యులతో మాట్లాడారు. అంబేద్కర్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ తోట లక్ష్మణ్‌కు సూచించారు. అవసరమైతే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంబేద్కర్ త్వరగా



కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. నామ వెంట నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, చంచు విజయ్, యువజన నాయకుడు షారుఖ్ తదితరులు ఉన్నారు.

# నవాబుపేట గ్రామంలో మేడే దినోత్సవ వేడుకలు

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మే 01**
శుక్రవారం రోజు చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో మేడే దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నవాబుపేట గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు, కొబ్బరికాయ కొట్టి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గం కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తాపీ సంఘం అధ్యక్షుడు దామ శ్రీనివాస్ , కార్యదర్శి పిల్లి మహేందర్, తాపీ కార్మికులు, అమాలి సంఘం అధ్యక్షులు కర్నాల అంజయ్య వైస్ ప్రెసిడెంట్ కర్నాల నాగరాజు, అమాలి సంఘం కార్మికులు, వివిధ సంఘాల అధ్యక్షులు ,గ్రామ ప్రజలు. తదితరులు , నాయకులు పాల్గొన్నారు...

# నవాబుపేట గ్రామంలో మేడే దినోత్సవ వేడుకలు

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మే 01**



శుక్రవారం రోజు చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో మేడే దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నవాబుపేట గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు, కొబ్బరికాయ కొట్టి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గం కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తాపీ సంఘం అధ్యక్షుడు దామ శ్రీనివాస్ , కార్యదర్శి పిల్లి మహేందర్, తాపీ కార్మికులు, అమాలి సంఘం అధ్యక్షులు కర్నాల అంజయ్య వైస్ ప్రెసిడెంట్ కర్నాల నాగరాజు, అమాలి సంఘం కార్మికులు, వివిధ సంఘాల అధ్యక్షులు ,గ్రామ ప్రజలు. తదితరులు , నాయకులు పాల్గొన్నారు

# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం




ముందు వెళ్తున్న లారీని వెనుకల నుంచి కొట్టిన కార్ కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మృతి మరొకరికి తీవ్ర గాయాలు హుటాహుటిన ఆసు పత్రికి తరలింపు..ఘటన స్థలానికి చేరుకున్న ఔటర్ సిబ్బంది,చేదురుగా పడి ఉన్న మృతదేహాలను ఆసుపత్రికి తరలింపు,విషాదంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు,నిద్దమత్తులో ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టిన కార్ డ్రైవర్,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు,మండుతున్న ఎండల్లో ఒక్కసారిగా కునుకు పాటు గురైన డ్రైవర్..

## మర్రిచెట్టు దగ్గర నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

**ఉప్పల్, మే 1 (మీడియా టుడే ప్రతినిధి)**



చిలుకానగర్ డివిజన్ పరిధిలోని మర్రిచెట్టు ప్రాంతంలో నూతన కార్యాలయాన్ని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఘనంగా ప్రారంభించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, డివిజన్ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల సేవే తమ ముఖ్య లక్ష్యమని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఇస్నాపూర్ త్రివేణి టాలెంట్ స్కూల్‌లో ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించిన పటాన్ చెరు మాజీ జెడ్పిటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 1 :**



పటాన్ చెరు నియోజకవర్గంలో ఇస్నాపూర్ త్రివేణి టాలెంట్ స్కూల్‌లో ప్రతిభావంతులైన విద్యార్థులను తన కార్యాలయం వద్ద సత్కరించిన పటాన్ చెరు మాజీ జెడ్పిటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ విద్యకు ప్రాధాన్యతనిస్తూ, ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మెరిట్ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలు వారి కష్టానికి, గురువుల మార్గదర్శకత్వానికి ప్రతిఫలమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, మంచి విద్యతోనే దేశానికి మంచి నాయకత్వం వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థి విద్యార్థినిలు తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు ఎస్ ఐ ఓ జిల్లా బహిరంగ సభ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేడు 2 వ తారీఖు శనివారం సాయంత్రం 7.00 గంటలకు భక్త రామదాసు కళా క్షేత్రం నందు జిల్లా బహిరంగ సభ జరుగునని ఎస్ ఐ ఓ పట్టణ అధ్యక్షులు మతిన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్, ఎస్ ఐ ఓ రాష్ట్ర అధ్యక్షులు ఫరాజ్ అహ్మాద్, జమాతే ఇస్లామీ హింద్ జాతీయ కార్యదర్శి హమీద్ మహమ్మద్ ఖాన్, , జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సాదిఖ్ అహ్మద్ పాల్గొని తమ అమూల్య సందేశం ఇస్తారని అన్నారు భారీ బహిరంగ సమావేశానికి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు,యువకులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మీడియా టుడే

శనివారం, మే 02, 2026

## వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం కండ్లపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతిభకు గుర్తింపు లభించింది

( వికారాబాద్ మీడియా టుడే మే 1)



గత 15 రోజుల క్రితం PR & RD కమిషనర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడంలో కండ్లపల్లి గ్రామం ప్రత్యేకంగా నిలిచింది. అలాగే చీవీమీా యాప్‌లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో కండ్లపల్లి గ్రామం నిలవడం విశేషం. ఈ విజయానికి కారణమైన ఫీల్డ్ అసిస్టెంట్ వీణ కరీం ఖాన్ పనితీరును అభినందిస్తూ, జిల్లా ఐ=ఙూ శ్రీనివాస్, వీూఙూ పాండు , ఘూూ అశోక్ కుమార్, చేతుల మీదుగా నగదు చెక్ అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, పారదర్శకతతో కూడిన పనులు, కూలీలకు సమయానికి ఉపాధి కల్పించడంలో ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. మరింత సమర్థవంతంగా పని చేసి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

## చేబర్తిలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు



**మర్కూక్ మీడియా టు డే మే 01:**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చెబర్తి గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తోట గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట లక్ష్మణ్ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి సమాజ నిర్మాణంలో నిరంతరం శ్రమిస్తున్న కార్మిక రంగ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ ఉప సర్పంచ్ స్వామి మాట్లాడుతూ ప్రపంచ పురోగతికి వెన్నుముక కార్మికులే అని కార్మికుల శ్రమ వెలకట్టలేనిది అని వారికి సమాజంలో సరైన గౌరవం ఇవ్వాలని,అందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, వార్డ్ సభ్యులు, పోయిల ...

## పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### చైర్‌పర్సన్ కుసుమ వెంకటరత్నం బాబు



**కోదాడ,మే 01 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్విత్ హాస్పిటల్ ను మున్సిపల్ చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, మాజీ డీసీసీ వైస్ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, డాక్టర్ ఏటుకూరి రామారావు, జనార్ధన్, సంజీవ్, హాస్పిటల్ నిర్వహకులు డాక్టర్ పృథ్వీ కుమార్, రసజ్ఞ రెడ్డి, రోహిత్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడే జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత మాట్లాడుతూ రాజుల పాలనలో ఎన్నో గంటలు శ్రమిస్తూ ఎన్నో కంపెనీలలో ఎన్ని గంటలు పని చేసే విధానం లేనప్పుడు ప్రతి కార్మికులు ఎనిమిది గంటల శ్రమించాలి అనే విధివిధానాలని చికాగో అనే గ్రామంలో ఎనిమిది గంటలు పని చేయాలనే డిమాండ్ తో మొదలుపెట్టి ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్న అమరుల త్యాగాలే ఈరోజు మేడే ఫస్ట్ రోజుగా కార్మికుల దినోత్సవం గా ప్రకటించుకోవడం జరిగినది ప్రతి కార్మికులు లేబర్ కార్డులు తీసుకోవాలని గవర్నమెంట్ ద్వారా వచ్చే నిధులు ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకొని ప్రతి కార్మికులు ముందుకు నడవాలని మన ఆశయాలను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు నడిపించాలని మాట్లాడటం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వార్డు మెంబర్ తగరం ఆదాము ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుక్కల రాములు మాదిగ సీనియర్ నాయకులు కుక్కల లక్ష్మయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని ముఖ్యమంత్రి చేసేవరకు విశ్రమించేది లేదు

### కేసీఆర్ ఉప్పు తిని తప్పుగా మాట్లాడేవారిని ఈసారి అసెంబ్లీ గేట్ తాకనివ్వం

### మాజీ మంత్రి పువ్వాడ






**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : దుమ్ముగూడెం మండలం లక్ష్మి నగరం నందు భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. అజయ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులకు లక్షన్నర ఎకరాలు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ కల ఎంతో శ్రమించి ఆ ప్రాజెక్ట్ పూర్తి చేసే క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళే ప్రాజెక్ట్ కట్టినట్లుగా మోటార్లు ఆన్ చేసి నెత్తిన నీళ్లు చల్లుకున్నారు. ఇప్పుడు వేల కోట్ల రూపాయలు వెచ్చించి కమీషన్లు దండుకొని ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవరిస్తున్నారు. రైతులకు 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ది..ఎన్నో కష్టాలు భరించి పంటలు పండిస్తే కొనే దిక్కు లేకుండా పోయింది..మనిషిని మనిషి ముట్టుకునే పరిస్థితి లేని కరోనా సమయంలో కూడా ప్రతి గింజ కొనుగోలు చేసిన చరిత్ర కేసీఆర్ ది.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కొనుగోలు కేంద్రాలు కూడా తెరవట్లేదు. షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఎక్కడి నుంచి వస్తుందని అవహేళన చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చలేక కేసీఆర్ మీద నిందలు వేస్తూ కాలం వెళ్ళబుచ్చుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు బంధుకు రాం..రాం..దళిత బందు జై బీమ్ అని ఆనాడే కేసీఆర్ చెప్పారు. నాట్లకు నాట్లకి మధ్యలో వచ్చే రైతు భరోసా ఇప్పుడు ఓట్లకు ఓట్లకి మధ్యలో వేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణాకు మళ్ళీ మంచి రోజులు రావాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి..కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే వరకు కార్యకర్తలు అందరు కష్టపడి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ,సీనియర్ నాయకులు మానే రామకృష్ణ,రావులపల్లి రాంప్రసాద్,శ్రీనివాస రాజు,ప్రమోద్ కుమార్,మాజీ ఎంపిపి రేసు లక్ష్మి,మండల నాయకులు కణితి రాముడు,దొడ్డి తాతారావు,గంపా రాంబాబు,వెంకటయ్య, పూర్ణయ్య,పూర్ణ చందర్ రావు,సునీల్,సీతారామారావు,పవన్,జానీ పాషా, మల్లేశ్వరరావు, సీతామహాలక్ష్మి, సౌజన్య,లక్ష్మి,సతీష్, మహేష్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలా ఘనంగా మేడే ఉత్సవాలు

### బాణాల శ్రీనివాసరావు వైరా రూరల్ సిపిఎం పార్టీ కార్యదర్శి



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
వైరా రూరల్ మండలంలో గ్రామ గ్రామాన 140వ మేడే దినోత్సవం ఈ సందర్భంగా సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా సిపిఎం మరియు సిఐటియు జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. మండల పరిధిలో గల లింగన్నపాలెం, విప్పలమడక గన్నవరం గ్రామాల్లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని లింగన్నపాలెం గన్నవరం గ్రామాలలో సిపిఎం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 140 సంవత్సరాల క్రితం కార్మికులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు అధిక పని గంటల శ్రమ దోపిడి పై శ్రామికులు పోరాటాలు జరిపి తమ హక్కులను సాధించుకున్న రోజు మేడే. హక్కుల సాధనకై రక్తతర్పణం తడిసిన రక్తంతో ఎరుపెక్కిన. జెండానే శ్రామికుల ఎర్ర జెండా అని ఆయన అన్నారు. హక్కులు సాధించుకున్న మే ఒకటో తేదీని గత 140 సంవత్సరాల నుండి ప్రపంచ కార్మికుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఆనాడు శ్రామికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న హక్కులను, చట్టాలను నేడు కేంద్ర ప్రభుత్వం చట్టాలు హక్కులను కాలరాస్తుందని ఆయన విమర్శించారు. ఆనాడు రోజుకు 12,16 గంటల పని విధానం ఉండేదని కార్మికుల పోరాటాల ఫలితంగా అది ఎనిమిది గంటలు పని దినంగా సాధించుకోవడం జరిగిందని అన్నారు. నేడు (బిజెపి ) కేంద్ర ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని, కార్మిక చట్టాలను మారుస్తూ కార్మిక వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తుందని ఈ విధానాలను వ్యతిరేకంగా కార్మిక శ్రామిక లోకం పోరాటాల్లోకొచ్చి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను త్రిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు అసంఘటిత సంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, అమలు జరుపగ కార్మికులకు శ్రామికులకు మేలు చేసే చట్టాలను దొడ్డి దారిన రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం యో చూస్తుందని ఆయన అన్నారు. కార్మిక వ్యతిరేక చర్యలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. లింగన్నపాలెం లో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో బాణాల కృష్ణమాచారి, షేక్ జానీ మియా, తోటకూర బాబురావు, విప్పలమడక గ్రామంలో జరిగిన మేడే కార్యక్రమంలో గరిడేపల్లి సుబ్బారావు, రుద్రాక్షల వెంకటాచారి, ముత్తమాల విజయరాజు, సత్తెనపల్లె మాధవి, వెదుళ్ళ పుల్లయ్య పాల్గొన్నారు. గన్నవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కారుమంచి జయరాజు, బుంగ వెంకటేశ్వర్లు, కారుమంచి పౌలు, వజ్రమ్మ పాల్గొన్నారు. పాలడుగులో :- షేక్ మజీద్ , షేక్ మజీద్ బి, రెహనా, బీసీ సత్యనారాయణ, అబ్దుల్ రెహమాన్ తదితరులు. తాటిపూడి గోడౌన్ వద్ద కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు తోట నాగేశ్వరావు, మరియు హమాలి కార్మికులు పాల్గొన్నారు. రెబ్బవరం జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు తూము సుధాకర్, తాళ్లూరి నాగేశ్వరావు, రోహిణి, తదితరులు పాల్గొన్నారు. దాసాపురం గ్రామంలో సిపిఎం నాయకులు మాగంటి తిరుమలరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. కొండకొడిమ గ్రామంలో జెర్రి పోతుల పుష్పరాజ్యం దొంతబోయిన గంటమ్మ, దొంతబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వల్లాపురం గ్రామంలో సిపిఎం నాయకులు బాజోజు రమణ, గొర్రె ముచ్చు నవీన్, తదితరులు. జింకల గుడిసె గ్రామంలో :- షేక్ బిలాల్, షేక్ ఖాసీం తదితరులు. సిరిపురం గ్రామంలో:- నల్లమల కోటేశ్వరరావు, చింతనిప్పు చంద్రరావు తదితరులు.

# లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు అన్నప్రసాద వితరణ



**ఉమ్మడి వరంగల్ మీడియా టుడే మే01:**
ఐనవోలు మండల పరిధిలోనికక్కిరాలపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ౹వెయ్యి మందికి మహా అన్నప్రసాద వితరణ -- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం హనుమకొండ జిల్లా, ఐనవోలు మండలం, కక్కిరాలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా . ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, సేవల్లో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల విశిష్టతను మరింత పెంచుతూ, పంతిని సర్పంచ్ అర్షణ పల్లి శ్రీరామ్ భూపాల్--లావణ్య దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత సక్రమంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాలను భక్తిపూర్వకంగా స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో క్రమబద్ధంగా, శాంతియుత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ భూపాల్ మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల వంటి పవిత్ర కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజలందరిపై స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, భక్తిభావాన్ని మరింత బలపరుస్తాయని ఆయన అన్నారు. అనంతరం కక్కిరాలపల్లి గ్రామ సర్పంచ్ బర్లవాని రవికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి సహకరించిన శ్రీరామ్ భూపాల్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆలయ చైర్మన్ పబ్బతి సత్యం, ఆలయ డైరెక్టర్లను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బర్లవాని రవికుమార్ మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయని అన్నారు. ఆలయ కమిటీ సమిష్టి కృషితో ఈ వేడుకలు ఎంతో సజావుగా జరిగాయని ప్రశంసించారు. అలాగే మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన గ్రామ ప్రజలు, యువకులు, స్వచ్ఛంద సేవకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమాల ఫలితంగా గ్రామంపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దండు కిషన్, పూర్ణచంద్రరావు, దేవేందర్, రాజు, వార్డు సభ్యులు దండు రవి, బర్లనవీన్, మార్నేని లక్ష్మణరావు తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ బ్రహ్మోత్సవాలు భక్తి, సేవ, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు

## శ్రమదోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు సీతారాములు




**నేలకొండపల్లి మే1మీడియాటుడే**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగానేల కొండపల్లిమండల పరిధిలోని భైరవునిపల్లిగ్రామంలో సిపిఐ పార్టీఆధ్వర్యంలోశుక్రవారం మేడేవేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలోజరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించి,కార్మిక అమరవీరు లత్యాగాలనుస్మరిస్తూ ఘనంగానివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో జిల్లా కౌన్సిల్సభ్యుడుకనకబండి సీతారాములు మాట్లాడారు .శ్రమదోపిడీలేనిసమాజంకోసంప్రతికార్మికుడుపోరాడాలనిఆయనపిలుపునిచ్చారు. చికాగో వీధులనుండి మొదలైనకార్మిక ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత నేడు అందరిపై ఉందన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం ఎందరో ప్రాణత్యాగం చేసి సాధించుకున్న హక్కులను,నేటి ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారుకార్మిక చట్టాల్లో తీసుకొస్తున్న మార్పులు శ్రామిక వర్గానికి గొడ్డలి పెట్టు వంటివని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులునిర్లక్ష్యంగావ్య వహరిస్తున్నారని సీతారాములు ఆవేదన వ్యక్తంచేశారు .ఇప్పటికైనాకార్మికులు ఐక్యంగా ఉండి,హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలినకృష్ణంరాజు,ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వేంకటేశ్వరు ,సిపిఐగ్రామనాయకులు,వివిధ వృత్తులకు చెందిన కార్మికులుపార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 141వ మేడే వేడుకలను విజయవంతం చేశారు.

## లేబర్ కోడ్స్‌తో పీఎస్‌యూలకు ముప్పు: సిహెచ్ భాస్కర్ రెడ్డి



**ఉప్పల్, మే 01 (మీడియా టుడే ప్రతినిధి):**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరించే విధంగా, కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని ఈసీఐఎల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సి.హెచ్. భాస్కర్ రెడ్డి విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా శుక్రవారం ఈసీఐఎల్ యూనియన్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ అమలుతో పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో శాశ్వత ఉద్యోగాలు తగ్గిపోతాయని, "హైర్ అండ్ ఫైర్" విధానం పెరిగి కార్మికుల ఉద్యోగ భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ మరియు ఫిక్స్‌డ్ టర్మ్ నియామకాలు పెరగడం వల్ల శాశ్వత ఉద్యోగ వ్యవస్థ క్షీణిస్తుందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు బలహీనపడితే రిజర్వేషన్ వ్యవస్థ దెబ్బతిని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఉపాధి అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల కార్మికుల్లో అస్థిరత, అనిశ్చితి పెరిగి ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు విధించిన సీలింగ్ కారణంగా ఈఎస్ఐ, మెడికల్ సదుపాయాలు అందక ఆరోగ్యశ్రీపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు.ధరలు పెరుగుతున్నప్పటికీ ఉద్యోగుల డీఏ 54.1 శాతం వద్దనే కొనసాగుతుండటాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను క్రమంగా ప్రైవేటీకరణ దిశగా నెట్టే ప్రయత్నమే లేబర్ కోడ్స్ అని ఆయన ఆరోపించారు. కార్మిక సంఘాలపై నియంత్రణలు పెరగడం వల్ల యూనియన్ల శక్తి బలహీనపడుతుందని అన్నారు.కొత్త లేబర్ కోడ్స్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అజయ్ కుమార్, పద్మారెడ్డి, రాజశేఖర్, సుందర్ లాల్, వెంకటేష్, బ్రహ్మం, బాల్ సింగ్, మధుసూదన్ రెడ్డి, రమణ, గండాలు, శివకుమార్, రమేష్ మరియు కాంట్రాక్ట్ కార్మిక నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

### - సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, అల్లి దేవేందర్



**చేవెళ్ల మే 01(మీడియా టుడే):**

కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారమే సీఐటీయూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, రవాణా రంగ కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేపడుతోందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, మండల కార్యదర్శి మాల చందు, చేవెళ్ల మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు జి.నరేష్, కార్యదర్శి సిహెచ్.నరేష్, ఉపాధ్యక్షులు జనార్ధన్, సాయిలు, వెంకటయ్య, శ్రీను, మహేందర్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కలం కార్మికులే సమాజానికి దిక్సూచి

- పనిగంటలకు అతీతంగా ప్రజాసేవలో నిత్యం అంకితభావం
- మే డే సందర్భంగా (కలం కార్మికులు) జర్నలిస్టులకు శుభాకాంక్షలు
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

సమాజానికి కళ్లూ చెవుల్లా నిలిచే జర్నలిస్టులు పనిగంటలకతీతంగా ప్రజాహితానికి అంకితమై సేవలందిస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్– బీ – 2843) రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. మే డే దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలు గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా సాగాయి. ముందుగా జర్నలిస్టు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక బాధ్యత, ఒక త్యాగం, ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. సాధారణ కార్మికులకు ఎనిమిది గంటల పని పరిమితి ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం సమయం అనే పరిమితి ఉండదన్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా, ఆసుపత్రిలో బాధిత కుటుంబంతో ఉన్నా, సంఘటన స్థలంలో ఉన్నా.. ప్రజల కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండాల్సిన వృత్తి జర్నలిజమని స్పష్టం చేశారు. కలం కార్మికులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని, వారి కృషి లేకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అపార మని, వారి అంకితభావం సమాజ అభివృద్ధికి పునాది అని కొనియాడారు. అయితే, ఇంతటి సేవలందిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన జీతాలు లేకపోవడం, అక్రిడిటేషన్ కార్డుల ఆలస్యం, ఇండ్ల స్థలాల లేమి, హెల్త్ కార్డుల అవసరం, పిల్లలకు ఉచిత విద్య, వృద్ధాప్యంలో భద్రత కోసం




పెన్షన్లు ఇలాంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలరని, ఐక్యతే వారి అసలైన బలం అని పిలుపునిచ్చారు. కలం శక్తి ఒకటైతే సమాజాన్ని మారుస్తుందనే విశ్వాసంతో అందరూ ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. కలం కార్మికుల ఐక్యతే వారి బలం, వారి సేవే సమాజానికి వెలుగని అన్నారు.

**మధుసూధన్ కు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ఓ మధుసూదన్ ... జర్నలిస్టుగా ఖమ్మం జిల్లాలో అనేక సేవలందించారని, వారి అకాల మరణం జర్నలిస్టు లోకాన్ని కలచివేచిందని, మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మధుశ్రీ, అర్షద్, జిల్లా నాయకులు షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, టిబివిజిఏ అధ్యక్షులు ఫయాజ్, సెక్రటరీ గణేష్, కొమిరె నాగేశ్వరరావు, కె. కిరణ్, గోపీ, కొరకొప్పుల రాంబాబు, షకీల్, గోపాలకృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### టీజీ ఐ ఐ సి ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి - సంగారెడ్డిలో ఘనంగా మే డే వేడుకలు




**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే, మే 1.**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అమోఘమని అన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికులు కీలక శక్తిగా నిలుస్తారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి భద్రత, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు గౌరవంతో జీవించేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు.అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కార్మికులు తమ పనుల్లో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో పని చేసే కార్మికుల రక్షణ కోసం తీసుకునే జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, అవగాహనతో పనిచేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం కార్యక్రమంలో కొందరు కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ,అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి పక్షాన నిలిచేది ఎర్రజెండానే

**అనంతగిరి మే1 మీడియా టుడే–:**

అనంతగిరి, శాంతినగర్, బొజ్జగూడెం తండా గ్రామాల్లో ఘనంగా మేడే ర్యాలీకమ్యూనిజాన్ని అణిచివేయడం ఎవరి వల్లా సాధ్యం కాదని వ్యాఖ్యకార్మిక, కర్షకుల హక్కుల కోసం ఎర్రజెండా నిరంతర పోరాటం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి పేదవాడి పక్షాన పోరాడేది ఎప్పటికీ ఎర్రజెండానే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. కార్మిక, కర్షకుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టు ఉద్యమమేనని ఆయన స్పష్టం చేశారు.అనంతగిరి మండల కేంద్రంతో పాటు శాంతినగర్, బొజ్జగూడెం తండా గ్రామ శాఖల ఆధ్వర్యంలో మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి ఎర్రజెండా రెపరెపల మధ్య కార్మికుల ఐక్యత, హక్కుల సాధన నినాదాలతో గ్రామాలు మార్మోగాయి.ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో... బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ... కమ్యూనిజాన్ని అణిచివేయడం ఎవరి వల్లా సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాలు మారినా ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై నిలబడి పోరాడేది ఒక్క కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు.



కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎర్రజెండా ఎప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు.సిపిఐ మండల కార్యదర్శి ఎర్రసాని రవి మాట్లాడుతూ మేడే స్ఫూర్తిని ప్రతి గ్రామానికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ శాఖ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం మేడే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా నినాదాలు చేశారు.

# ఘనంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం

**మీడియా టుడే గరిడేపల్లి మే1:**

రైట్ అప్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు పూజారులు గరిడేపల్లి మండల కేంద్రమైన గరిడేపల్లి లో శివాలయం ఆలవరణలో నూతనంగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఆలయ పూజారి కొంపెల్లి కృష్ణశాస్త్రి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం అంగ రంగా వైభవంగా జరిగింది గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించనున్న ఈ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవాన్ని గ్రామస్తులు పూజారులు ఘనంగా నిర్వహించారు మొదట ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు గ్రామంలోని గ్రామస్తులందరూ కలిసి ఈ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడంసం తోషకరమని ఆలయ పూజారి గ్రామ పురోహితులు కొంపెల్లి



కృష్ణ శాస్త్రి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య మాజీ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ త్రిపురం అంజన్ రెడ్డి కడియం వెంకట్ రెడ్డి నలజాల రామారావు మండాది వెంకయ్య రావుల ముత్యాలుపుట్ట బక్కయ్య కొలిపాక రాము వీరయ్య జి కృష్ణారెడ్డి పి అంజయ్య గుంటూరు రాము ధనయ్య గౌడ్ మాలకొండయ్య నర్సిరెడ్డి అంజి తదితరులుపాల్గొన్నారు.

# పాత్రికేయ విలువలకు మారుపేరుగా నిలిచిన మధుసూదన్ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయి

## -డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే1:**
నా సీపీఆర్వో మారబోయిన మధుసూదన్ హఠాన్మరణం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మధు నాకు కేవలం అధికారి మాత్రమే కాదు, నా ప్రతి అడుగులో వెన్నంటి ఉండే కుటుంబ సభ్యుడు. వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం, నిబద్ధత మరువలేనివి. ఆయన మరణం వ్యక్తిగతంగా నాకు తీరని లోటు.నేడు మిర్యాలగూడలోని మధుసూదన్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించాను. శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చాను. మధు భార్య జ్యోతి గారి బదిలీ విషయంలోనూ, బీటెక్ పూర్తి చేసిన వారి కుమారుడు సూరజ్ భవిష్యత్తుకు సంబంధించి ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగానూ పూర్తి బాధ్యత తీసుకుంటాను.పాత్రికేయ విలువలకు మారుపేరుగా నిలిచిన మధుసూదన్ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయి. వారి కుటుంబానికి ఎటువంటి అవసరం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటాం. మధు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

# కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆటో డ్రైవర్ల యూనియన్ ఏర్పాటు

**వరంగల్ జిల్లా బ్యూరో మే 01,మీడియా టుడే.**
కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఆటో డ్రైవర్లు ఐక్యంగా ముందుకు వచ్చి కొత్తగా ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు.ఈ సంఘానికి అధ్యక్షుడిగా మడిపెద్ది రమేష్, ఉపాధ్యక్షుడిగా చాగంటి రాజు, సహాయ కార్యదర్శిగా గొర్రె రమేష్, కోశాధికారిగా సోమ సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మడిపెద్ది రమేష్ మాట్లాడుతూ ఆటో యజమానులు మరియు డ్రైవర్ల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఆటో కార్మికులకు న్యాయం చేకూర్చే విధంగా సంఘం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని హామీ ఇచ్చారు.అలాగే ఆటో యూనియన్ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని, కార్మికుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి, అంతరాలు లేని సమాజం కోసం పోరాడాలి

### శ్రామికుల హక్కులు హరించే పాలక పార్టీలకు మేడే జరిపే నైతికత లేదు

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**వరంగల్ జిల్లా బ్యూరో మే 01మీడియా టుడే.**
దోపిడి రహిత సమాజం కోసం ప్రపంచ శాంతి కోసం పెట్టుబడిదారీ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా పోరాటాలను ఉధృతం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శ్రామికుల హక్కులను హరించే పాలక పార్టీలు మేడే జరపడం సిగ్గుచేటు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ని పురస్కరించుకొని ఎంసిపిఐ(యు) జిల్లా ఆఫీస్ ఓంకార్ భవన్ లో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నగర కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటంతో సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చి సంపదను దోచిపెడుతున్నారని ఈ క్రమంలో ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ దోపిడిని విస్తృతం చేస్తున్నారని అలాగే సమాజానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసే విధంగా ఉత్పత్తి ఖర్చులు పెంచి కనీసం గిట్టుబాటు ధర లేకుండా మార్కెట్ దోపిడిని పెంచి పోషిస్తున్నారని,కూలీలకు ఉపాధి లేకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేశారని మరోవైపు యుద్దాల పేరుతో అశాంతిని నిత్యవసరాలైన గ్యాస్ డీజిల్ పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో పాలకుల విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. రైతుల పంటల మద్దతు ధర రుణ విముక్తి చట్టాలకై పోరాడుతూ పాత కార్మిక చట్టాలను ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాలపై పోరాటాలతో ఒత్తిడి తేవలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సింగతి సాంబయ్య గోనె కుమారస్వామి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబా బాబురావు ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు మహమ్మద్ మహబూబ్ బాషా పరిమళ గోవర్ధన్ రాజు జిల్లా నగర నాయకులు ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య సింగారపు దాసు రాయినేని ఐలయ్య సమ్మయ్య కొమురయ్య పూలమ్మ ఆశా బేగం యాకయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి - సంగారెడ్డిలో ఘనంగా మే డే వేడుకలు



**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే, మే 1.**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అమోఘమని అన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికులు కీలక శక్తిగా నిలుస్తారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి భద్రత, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు గౌరవంతో జీవించేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు.అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కార్మికులు తమ పనుల్లో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో పని చేసే కార్మికుల రక్షణ కోసం తీసుకునే జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, అవగాహనతో పనిచేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం కార్యక్రమంలో కొందరు కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ,అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికుల ం,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్‌లో ప్రజల సమస్యలకు వెంటనే స్పందించిన రఫీక్

### ప్రజానాయకత్వానికి నిదర్శనం- సమస్య తెలిసిన వెంటనే స్పందించిన రఫీక్

### ప్రజల ఆరోగ్యం -- ప్రజల హక్కు... నిర్లక్ష్యంపై పోరాటమే మా రాజకీయ ధ్యేయం: రఫీక్

**ఉప్పల్, మే 01 (మీడియా టుడే ప్రతినిధి):**
రామంతపూర్ చిన్న చెరువు వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు పూర్తిగా దెబ్బతిని ప్రజలకు ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడిందని మార్నింగ్ వాకర్స్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ దృష్టికి తీసుకువచ్చారు.సమస్య తెలిసిన వెంటనే స్పందించిన మహమ్మద్ రఫీక్, ఈ రోజు ఉదయం స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని ఓపెన్ జిమ్ పరిస్థితిని పరిశీలించారు. పూర్తిగా దెబ్బతిన్న పరికరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అత్యవసరంగా మరమ్మతులు చేపట్టి ప్రజలకు మళ్లీ అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రజల ఆరోగ్యం మా బాధ్యత మాత్రమే కాదు, వారి హక్కు కూడా. ప్రజా సదుపాయాలపై నిర్లక్ష్యం ఉంటే మేము చూస్తూ ఊరుకోము. సమస్య ఎక్కడ ఉన్నా అక్కడే పోరాటం చేస్తాం” అని ఘాటుగా పేర్కొన్నారు.ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా మహమ్మద్ రఫీక్‌కు రామంతపూర్



ప్రజలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదినారాయణ గౌడ్, గంగపుత్ర భాస్కర్, దక్షిణామూర్తి, సత్యనారాయణ, శివారెడ్డి, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, అజయ్, శ్రీనివాస్ గౌడ్, చోటు బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో మేడే వేడుకల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ, మే 1 (మీడియా టుడే):**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరయ్యారు. మున్సిపల్, ఆర్టీసీ కార్మికులతో కలిసి డిప్యూటీ సీఎం సహపంక్తి భోజనం చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే సానుకూలంగా ఉందని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. శ్రమ శక్తిని నమ్ముకున్న కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస నేత, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడే వేడుకలు ఘనంగా నిర్వహణ

### - కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన గూడ సురేష్

**వరంగల్ జిల్లా బ్యూరో మే 01,మీడియా టుడే.**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా గీసుకొండ మండలం మచ్చపురం గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ మండల సహాయ కార్యదర్శి గూడ సురేష్ కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి కార్మికుల శ్రమే ప్రధాన ఆధారం అని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు తమ సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. అలాగే కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇదే సందర్భంగా ఓంకార్ కాలనీ వాసులకు, అలాగే ఎంసీపీఐయూ



జిల్లా మరియు మండల నాయకులకు ప్రత్యేకంగా మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు ఐక్యతతో ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు సోమిడి రవి, సోమిడి సాంబన్న, గీసుకొండ మండలం గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు పులి చెర్రీ సుధాకర్, మంద రాజు, జిర్రా అనిల్ తదితరులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# కార్మిక శక్తికి శ్రమకు తగిన గౌరవం అందించాలి

### గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే 01:**
కార్మికులకు శ్రమకు తగ్గట్టుగా గౌరవం అందించడమే కార్మికులకు మనం ఇచే గౌరవం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారంరోజు మండల కేంద్రంలో కార్మిక దినోత్సవం ను పురస్కరించుకొని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మే డే ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజం లో కార్మికులు లేకుండా ఏ పని జరుగదు అని అన్నారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం





అందిస్తూన్న భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీమా తోనే ధీమా కుటుంబనికి ఉండాలన్నారు. పవర్ లూమ్, హమాలీ, సీఐటీయూ ,ఏఐటీయూసీ ఇతర ఉద్యోగాల సంఘాల ఆధ్వర్యంలో మే డే ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మొహమ్మద్ షన్న, నాయకులు మసురం రవీందర్, వెంకటనారాయణ, పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం, మే 02, 2026

# దేశవ్యాప్తంగానేడులక్షలఫోన్లలో ఒకేసారి సైరన్ శబ్దం వస్తుంది

### ఎవరుభయపడొద్దంటున్న కేంద్ర ప్రభుత్వం



ఎందుకో తెలుసా భారతదేశవ్యాప్తంగా నేడు(మే 2న) దేశవ్యాప్తంగా లక్షలాది మందిమొబైల్ఫోన్లలోఒక్కసారిగా పెద్ద సైరన్ శబ్దం వినిపించవచ్చు. అయితే దీని గురించి ప్రజలు భయపడ వలసిన అవసరం లేదు. కంగారుపడాల్సినఅవసరం ేదనికేంద్రప్రభుత్వంతెలిపింది .భవిష్యత్తులో ఏదైనాప్రకృతి విపత్తులుఅంటేవరదలు,తుఫానులు, భూకంపాలు వంటివచ్చినప్పుడు,ప్రజలందరినీ ఒకేసారిఅప్రమత్తం చేయడానికిప్రభుత్వంసాచెట్' (ూాజఎఐఋ) అనేకొత్తసిస్టంతయారు చేసింది. ఇదిసరిగ్గాపనిచేస్తుందోలేదోతెలుసుకోవడానికిటెలికమ్యూనికేషన్శాఖ ,విపత్తునిర్వహణసంస్థ ( ఎన్ డి ఎం ఏ)కలిసి ఈ పరీక్షను నిర్వహిస్తున్నాయి. ఏం జరుగుతుంది మీమొబైల్కుఒక మెసేజ్వస్తుంది. దాంతో పాటు పెద్ద సైరన్ శబ్దం వినిపిస్తుంది. ఇదికేవలం ఒక'టెస్ట్'మాత్రమే. కాబట్టిఈమెసేజ్. శబ్దంచూసిమీరుఏమీచేయక్కర్లేదు. ఈఅత్యవసరహెచ్చరిక వ్యవస్థ జశీఎఎశీఅ ాశ్రీవతీఱఅస్త్ర ాతీశేశీఎశీశ్రీ (జూశ్రా) ఆధారంగా పనిచేస్తుంది. అంతర్జాతీయటెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐ టియు)సిఫార్సు చేసినఈటెక్నాలజీప్రస్తుతందేశంలోని 36రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమల్లోఉంది. దీనివల్ల లాభాలుఏదైనా ప్రమాదం పొంచి ఉన్నప్పుడు సెకన్లవ్యవధిలోవేలమందికిసమాచారంచేరుతుంది. వరదలు. తుఫానులువచ్చే ముందు హెచ్చరికలుపంపడం ద్వారా ప్రాణనష్టాన్నితగ్గించవచ్చు ప్రమాదం ఉన్న ప్రాంతంలో ఉన్నఫోన్లకు మాత్రమే ఈ మెసేజ్లువెళ్లేలా ఈ టెక్నాలజీనిరూపొందించారు. గుర్తుంచుకోవాల్సినవిషయంఏంటంటే. మే 2, 2026న మీ ఫోన్లో సైరన్మోగినాలేదాఎమర్జెన్సీఅలర్ట్ అనిమెసేజ్.వచ్చినా అదిప్రభుత్వం చేస్తున్న చిన్న టెస్టింగ్ అని గమనించండి. అలాగేభయపడకుండా ఇతరులకు కూడా ఈ విషయం తెలియజేయండి. మీ ఫోన్సైలెంట్. మోడ్లోఉన్నాకూడా ఈ సైరన్ వినిపించే అవకాశం ఉంది.

# 141వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహణ

### - కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటం అవసరం: మోడెం మల్లేశం



**వరంగల్ జిల్లా బ్యూరో మే 01,మీడియా టుడే.**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఏఐఎఫ్టీయూ (న్యూ) ఆధ్వర్యంలో 141వ మే డే వేడుకలు ఘనంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు భారీగా పాల్గొని మే డే ఉత్సాహాన్ని చాటారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాకాల సెంటర్ నుండి వరంగల్ క్రాస్ రోడ్‌లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా కార్మికులు చికాగో అమరవీరులకు నివాళులు అర్పిస్తూ, "మే డే వర్థిల్లాలి", "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" వంటి నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభలో ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం మాట్లాడుతూ, అసంఘటిత రంగ కార్మికులు కనీస సౌకర్యాలు, చట్టపరమైన రక్షణ లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పలు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మిక హక్కులు దెబ్బతిన్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారీ మరియు బహుళజాతి సంస్థలకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సమైక్య పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను పునరుద్ధరించడం, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయడం, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయడం, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావడం, కనీస వేతనాలను అమలు చేయడం వంటి డిమాండ్లను ఆయన ముందుంచారు. కార్యక్రమానికి ముందు నర్సంపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లోని ఇండస్ట్రీస్, మార్కెట్ యార్డులు, రైస్ మిల్లులు, హమాలీలు, షాప్ వర్కర్స్, ఆటో కార్మికులు, ప్రైవేట్ బస్సు డ్రైవర్లు తదితర వర్గాల కార్మికులు మే డే వేడుకలను ఘనంగా నిర్వహించి జెండాలు ఎగురవేశారు. మహేశ్వరం, రాజుపేట్, చింతగడ్డ తండా, ద్వారకపేట తదితర ప్రాంతాల్లో కూడా మే డే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కళాకారులు, యువజన నాయకులు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దక్షిణముఖ ఆంజనేయస్వామి లయంలో ఘనంగా పౌర్ణమి పూజలు

### హనుమాన్ మాలాధారణ భక్తుల భజనలు"

### సత్యనారాయణస్వామి వ్రతం మహా అన్నదానం"



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే మే1:**

గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో వ్యాస, మాస, వైశాఖ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మహా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఆలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పౌర్ణమి పూజలను దుగ్యాల అమృతమ ఆగమరావు,స్వరూప నారాయణరావు,రంగు శైలజ విశ్వేశ్వర్ దంపతులు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్న ప్రసాద వితరణ మాలాధారణ భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు

# మేడే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

### సిపిఐనాయకులు సిహెచ్ సీతారామ్




**మునగాల, మే01 (మీడియా టుడే)-:**

సమస్త కార్మికులు కర్షకులు మేడే స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజాఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారామ్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో భాగంగా స్థానిక చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్ నందు నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ1886సంవత్సరంలో అమెరికా దేశంలో చికాగోనగరంలో ఎనిమిది గంటల పనివిధానం కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వేలాదిమంది కార్మికులు జరిపిన సమ్మెలో ఆనాటి పెట్టుబడిదారీ వర్గాలు పాలకపక్షాలు కార్మిక వర్గంపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో తుపాకీ తూటాలకు నెత్తురు చిందించి ఎర్ర జెండాను ఎత్తగా, కార్మికులు చిందించిన రక్తం నుండి ఎర్రజెండా మేడే పుట్టిందని నాటినుండి నేటి వరకు మే1న ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక కర్షకులు శ్రామికులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, నాడు ఎందరో కార్మికులు ఉత్తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రక్త తర్పణంతో పోరాడి ఎనిమిది గంటల పని విధానం, వెట్టిచాకిరి విముక్తి వంటి హక్కులు సాధించుకున్నప్పటికీ ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల నేటి కార్మిక వర్గంపై పని ఒత్తిడి భారం పెరిగిపోయి, పనికి తగ్గ వేతనం రాక , ఉద్యోగ భద్రత లేక,దేశంలోని కార్మిక కర్షకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాలక పక్షాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో ఐక్య పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా పార్టీ కార్యాలయము నందు సిపిఐ పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు ఆవిష్కరించారు, అనంతరం రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, ప్రైవేటు ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ అనుబంధ ఏఐటియుసి జండాలను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, కాసర్ల రాజేష్, ఉపేందర్ రెడ్డి, నాగులమహేష్, సాల రవి, శ్రీను, శివ, సైదులు, వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పోరాటమే మేడే కు స్ఫూర్తి

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలు**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే .**

**కార్మికులకు కార్మిక శాఖ మంత్రి వివేక్ ఫోన్ ద్వారా "మే డే " శుభాకాంక్షలు.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 01 :**

అన్ని రంగాల కార్మికులకు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.
మే డే సందర్భంగా తంగళ్లపల్లి మండలం మండేపల్లి లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో వేడుకలను శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. మే డే వేడుకలు ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి స్ఫూర్తిగా నిర్వహిస్తున్నారని తెలిపారు .కార్మికుల కష్టం, చెమట చుక్కలతో రూపు దిద్దుకున్న వస్తువులను మనం నిత్య జీవితంలో ఉపయోగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్ల కోసం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. దేశంలోని ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టులు కార్మికుల శ్రమ వల్ల నేటికి చెక్కు చెదరకుండా ఉన్నాయని వివరించారు వేలాది మంది కార్మికులు పని చేస్తున్న ఆర్టీసీలో ఉన్న సమస్యలను మూడు రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ముంగిపు పలికారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఐటీఐ లను ఏటీసిలుగా అప్ గ్రేడ్ చేసిందని వెల్లడించారు. రతన్ టాటా వారితో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి.. నూతన టెక్నాలజీకి అనుగుణంగా మండేపల్లి, రుద్రంగికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేశారని వెల్లడించారు. కార్మిక శాఖ ఆద్వర్యంలో అందించే వివిధ పథకాలు వినియోగించాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొనే కోర్సులు ఉన్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.

**" అందరికీ గౌరవం ఇవ్వాలి "**

మహాత్మా గాంధీజీ ప్రకారం అందరికీ సమాన గౌరవం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నదని తెలిపారు. కార్మికులకు కనీస వసతులు కల్పిస్తుందని వివరించారు. భవన నిర్మాణ కార్మికులు కార్మిక శాఖ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఆ శాఖ ద్వారా అందించే పథకాలు, లబ్ధి పొందాలని సూచించారు. అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో కార్మికులకు బీమా చేయిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల వారికి కూడా ప్రభుత్వం బీమా అందిస్తుందని వివరించారు. అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ కుటుంబ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని పేర్కొన్నారు. స్థానిక పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా యువత, విద్యార్థులకు శిక్షణ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వెల్లడించారు. శిక్షణకు యువత తప్పకుండా హాజరు కావాలని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారు అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ చూపిన పలు సంస్థలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వైద్య ఆరోగ్య శాఖ, బ్యాంక్ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ కవిత, సర్పంచులు సాగర్, రచన తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలు

**కార్మికుల కృషితోనే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యం**

**నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ - మేడే వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 1)**

సంఘటిత అసంఘటిత కార్మికుల కృషితోనే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి కార్మికులు ఎంతో బాధ్యతతో పని చేస్తుంటారని, వారి హక్కులను కాపాడేందుకు సేవలకు గుర్తుగా ప్రతి ఏటా మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఇచ్చే లేబర్ కార్డులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, రెన్యువల్ చేసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం నుంచి అందే పథకాలకు అర్హత కోల్పోవాల్సి వస్తుందన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వివక్ష లైంగిక వేధింపుల నివారణకు ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు అవసరమైన న్యాయ సహాయం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఐటిఐ ఏటిసి విద్యార్థులకు సాంకేతికాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అలంపూర్ నియోజకవర్గంలో కూడా త్వరలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో తరచు జాబ్ మేళాలు నిర్వహిస్తుండడంతో నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకో వాలన్నారు. యువత తమకు ఉద్యోగాలు ఎక్కడ వచ్చిన చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పలు అంతర్జాతీయ వెబ్సైట్లో ఉద్యోగాలకై రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆయా విదేశీ భాషలు నేర్చుకొని, మంచి వేతనాలతో అక్కడ ఉద్యోగాలు పొంద వచ్చన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతలో నైపుణ్యాభివృద్ధి, కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు ఉంటేనే ఏ రంగంలోనైనా రాణించ వచ్చన్నారు. ఎవరైనా సరే ప్రభుత్వం నుంచి తీసుకునే వివిధ రుణాలను సొంత అవసరాలకు ఖర్చు పెడితే లాభం లేదని ఏవైనా వృత్తులు,వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన బుక్లెట్లను కలెక్టర్ పలువురు జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవ లందించిన ఉద్యోగులకు పరిశ్రమల యాజమాన్యాలకు అవార్డులు అందజేశారు. పలువురు కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధి రాజేందర్ సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్ జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్ ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా డీఈవో విజయలక్ష్మి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సత్య నారాయణ మండల ప్రత్యేక అధికారి నూకరాజు ఇతర అధికారులు కార్మికులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా మే నెల మొత్తం పోలీస్ యాక్ట్ 30 30(ఎ) అమలు

**మెదక్ జిల్లా( మీడియా టుడే)మే 1**



మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా మే 01 నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ – 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టులను హత్య చేసిన వాళ్లను ఎన్కౌంటర్ చేయాలి: పాశం యాదగిరి

**జర్నలిస్ట్ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వాలి: కె కోటేశ్వరరావు**

**జర్నలిస్ట్ హత్యకు నిరసనగా హైదరాబాద్ ఆర్ట్స్ కాలేజీ వద్ద క్యాండిల్ ర్యాలీ**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,మే1:**

తెలుగు రాష్ట్రాలలో మరోసారి జర్నలిస్టుల భద్రత అంశం వేడెక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్యపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, కె. కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసనలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై తమ ఆవేదనను వ్యక్తం చేశారు.అవినీతి అక్రమాలను బయట పెడుతున్న జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు, హత్యలు ఇదెక్కడి న్యాయం?,అవినీతి అక్రమాలను ప్రశ్నించేది అడిగేది ఎవరు.?, వాస్తవాలు రాయకుంటే అవినీతి అక్రమాలే రాజమేలుతాయి.జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయింది, వెంటనే "జర్నలిస్టు ప్రొటెక్షన్ యాక్ట్" తీసుకురావాలి అని జర్నలిస్టులు అన్నారు.సాయంత్రం వేళ ప్రారంభమైన ఈ ర్యాలీ భావోద్వేగభరితంగా సాగింది. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని, "జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి", "నిజం రాస్తే నరహత్యలా.?" వంటి నినాదాలతో పాల్గొన్నవారు న్యాయం కోరారు. హత్యకు గురైన జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ దేశంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం అయిన మీడియాపై దాడులు పెరుగుతున్నాయి. వాస్తవాలను వెలికితీసే జర్నలిస్టులు లక్ష్యంగా మారుతున్నారు. వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని మండిపడ్డారు. మరో ముఖ్య అతిథి కె. కోటేశ్వరరావు(టూఔజీూ)మాట్లాడుతూ నిజం రాసే వారికి బెదిరింపులు, అక్రమ కేసులు, చివరకు హత్యలు జరుగుతున్నాయి. ఇది అత్యంత ప్రమాదకర పరిణామని హెచ్చరించారు.ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, రాజకీయ నాయకులు మాఫియాలకు అండగా నిలవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. అక్రమాలు, అవినీతి బయటపెట్టే జర్నలిస్టులను కనుమరుగు చేయాలనే కుట్రలు జరుగుతున్నాయని దీనిని సమాజం సహించకూడదని పిలుపునిచ్చారు.ర్యాలీలో పాల్గొన్న పలువురు యువ జర్నలిస్టులు మాట్లాడుతూ తమకు భద్రతపై తీవ్ర ఆందోళన ఉందని వాస్తవాలు రాయలేని పరిస్థితిలు నెలకొన్నాయని తెలిపారు. నిజం రాయాలా.? లేక ప్రాణాలు కాపాడుకోవాలా.? అనే పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, దాడులకు పాల్పడిన వారిపై వేగంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో చివరగా మృతి చెందిన జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి కి నివాళులు అర్పిస్తూ ముగిసింది. అయినప్పటికీ, జర్నలిస్టుల భద్రతపై ఉన్న అనిశ్చితి మాత్రం ఇంకా తొలగలేదని స్పష్టమైంది. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ, రక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నిరసనకారులు హెచ్చరించారు.

## ఆచార్లగూడెంగ్రామంలోజరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన కందాల ఉపేందర్ రెడ్డి

**నేలకొండపల్లిమే1మీడియాటుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోని ఆచర్ల గూడెం గ్రామంలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్ల శిఖర కీర్తి ధ్వజస్తంభం ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించిన పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళఉపేందర్రెడ్డి. ఈకార్యక్రమంలోనేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య గారు, ఖమ్మం డి సి ఎం ఎస్ మాజీ డైరెక్టర్నాగబండి శ్రీనివాసరావు, నెలకొండపల్లి గ్రామపంచాయతీసర్పంచ్. శీలంవెంకటలక్ష్మి.తిరుమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు .మరికంటిరేణుబాబు అనగాని నరసింహారావు, షేక్ హుస్సేన్,7వవార్డునెంబర్.లింగం ఎల్లమంద,మాజీ వార్డు నెంబర్ కొండ కనక ప్రసాద్, సోషల్ మీడియాఅధ్యక్షుడు మాదాసు ఆదాం, రేపాకుల సూరయ్య, యూత్ నాయకులు సోడిపొంగు ప్రశాంత్, పగిడికత్తులసిద్దు, పగిడికత్తులవినయ్,చింతమల్లవెంకటేష్,ఆచార్లగూడెం గ్రామ శాఖ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలే లక్ష్యం

**మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.సుమతి ఐపీఎస్**

**సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కట్టడిపై ప్రత్యేక దృష్టి**

**టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్ తో నేరాలకు చెక్.. క్వాలిటీ ఆఫ్ పోలీసింగ్ పై దృష్టి.**

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పెద్దపీట**

**మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ లోని సిటిజన్స్ యొక్క ప్రయాణ సేఫ్టీని ఇంప్రూవ్ చేయడమే మా ప్రయారిటీ**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:మే01**

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారిణి బి. సుమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మల్కాజ్గిరి కి మొదటి మహిళ పోలీస్ కమిషనర్ గా నియమించడం ఆనందంగా బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలకు అత్యంత పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే తన ప్రథమ కర్తవ్యమని సీపీ సుమతి పేర్కొన్నారు. మల్కాజిగిరి కమిషనరేట్‌కు ప్రశాంతమైన ప్రాంతంగా మంచి పేరుంది. ఆ ఖ్యాతిని కాపాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సాంకేతికతతో నేరాలకు చెక్‌నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తామని సీపీ తెలిపారు. ఎఐ ఆధారిత టీజీ కివిస్ట్ వినియోగిస్తమన్నారు. ముఖ్యంగా మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న లిసైబర్ నేరాల పట్ల కఠినంగా ప్రాసెస్ ఓరియెంటెడ్ ఽ రిజల్ట్ ఓరియెంటెడ్ అప్రోచ్ తో వ్యవహరిస్తామని, బాధితులకు సమాచార పూరిత త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నేరాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

**మాదకద్రవ్యాల కట్టడి.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ**

సమాజానికి పెను సవాలుగా మారిన "మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ప్రివెన్షన్, డిటెక్షన్ ఎఫెక్టివ్ ఇన్వెస్టిగేషన్ పై దృష్టి పెడతామనీ ఆమె హెచ్చరించారు. యువత మత్తుకు బానిస కాకుండా ఎఐ ఆధారిత నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా పోలీస్ కమిషనర్‌గా నన్ను నియమించిన ప్రభుత్వానికి, సహకరించిన డీజీపీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకతతో మా టీమ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆమె అన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి**

**BRTU ఆధ్వర్యంలో నర్సంపేటలో ఘనంగా మేడే ఉత్సవాలు**




**వరంగల్ జిల్లా బ్యూరో మే 01,మీడియా టుడే.**

నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు పాల్గొని మేడే జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్మికులు, రిక్షా కార్మికులు, ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లు, ఆటో కార్మికులు, షాప్ గుమస్తాలు, మెడికల్ కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ కార్మికులు భారీగా పాల్గొని దీ=ఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మికులు మేడే జెండాలను ఎగురవేసి తమ ఐక్యతను ప్రదర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ కార్మిక లోకానికి బీఆర్ఎస్, దీ=ఖ తరఫున మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు పోరాట దృక్పథంతో ముందుకు సాగాలని, తమ హక్కుల కోసం మరోసారి ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలో 8 గంటల పని విధానానికి భంగం కలిగిస్తూ 12 గంటల పని విధానాన్ని అమలు చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. ఇది కార్మికుల హక్కులకు భంగం కలిగించే చర్యగా అభివర్ణించారు.కంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపరిచే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని, వాటిని రాష్ట్రాలలో అమలు చేయాలని ఒత్తిడి తెస్తోందని విమర్శించారు. ఈ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోందని ఆరోపించారు.బిఆర్టియు బలోపేతం అయితేనే ఈ లేబర్ కోడ్‌లను సమర్థంగా ఎదిరించవచ్చని, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ మరియు దీ=ఖ మరిన్ని ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ అనుబంధ సంస్థగా దీ=ఖ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.మేడే సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం, ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక సోదరులందరికీ ఆయన హృదయపూర్వక మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దీ=ఖ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల భారతి, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, నాయకులు నామాల సత్యనారాయణ, నల్ల మనోహర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నాడెం శాంతి కుమార్, శ్రీధర్ రెడ్డి, హమాలి డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా విభాగం బాధ్యులు, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు మరియు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 01**




కార్మికుల కష్టాలను గుర్తిస్తూ, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు – 2026 ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్,కార్మిక శాఖ సహాయ కమిషనర్శ్రీమతి సాహితి, జడ్పి సీఈఓ ఎల్లయ్య తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు .అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పోస్టర్స్ ను ఆవిష్కరించారు.కార్మిక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రశంసించారుఈ కార్యక్రమంలో సంబంధిత పరిశ్రమల శాఖ యాజమాన్యం ఐ.టీ.సీ ఫ్యాక్టరీస్.సిబ్బంది కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు

## కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీరెడ్డి



**జనగామ జిల్లా మీడియా టుడే మే 01:**

పాలకుర్తి నియోజకవర్గంలోని కార్మికులు,కర్షకులకుఅంతర్జాతీయ కార్మిక దినోత్సవం 140వ మేడే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధికి కార్మికులు,రైతులు చేస్తున్న కృషి అమూల్యమని,సమాజ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమని,వారి సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు

## పదవీ విరమణ పొందుతున్న జూనియర్ అసిస్టెంట్ మల్లయ్య కి ఆత్మీయ వీడ్కోలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 01 :** సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న మల్లయ్య ను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ చంద్రయ్య పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మీ సేవలు మరువమని,పదవి విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదని అదనపు ఎస్పీ కొనియాడారు.ఈకార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, సూపరింటెండెంట్లు,సీనియర్,జూనియర్ అసిస్టెంట్స్, కార్యాలయ సిబ్బంది , మల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవట్లేదు మాజీ మంత్రి ఎర్రబెల్లి

**జనగామ జిల్లా మీడియా టుడే మే 01:**

పాలకుర్తి మండల కేంద్రం నుండి వెళ్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వాహనాన్ని ఆపి ధాన్యం కొనుగోలులో జరుగుతున్న జాప్యాన్ని,తీవ్ర ఇబ్బందులను వెళ్లబోసుకున్న రైతులు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రయివేటు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని,ప్రభుత్వం రైతులపై మొండి వైఖరి వీడాలని,కాంటాలు పెట్టక,లారీలు రాక రైతులు అరిగోసా పడుతున్నారని,ప్రభుత్వం కొనే పరిస్థితి లేక రైతులు దళారులకు ఆరు వందల నష్టంతో అమ్ముకుంటున్నారని,రైతులకు గన్ని బ్యాగుల కొరతని,రైతుల వద్దనుండి లారీ ఓనర్లు ఒక బస్తకు అదనంగా వంద రూపాయలు వసూలు చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని,రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నారని,రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రను వీడాలని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవట్లేదని,రైతుల పక్షాన బీఆర్ఎస్ నిలుస్తుందని అన్నారు.వారి వెంట బిఆర్ఎస్ మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన నాయకులు, కార్యకర్తలు,రైతులున్నారు.

## కొయిల్ కొండ గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాలలో విజయ భేరి




**మహబూబ్‌నగర్. ఏప్రిల్30(మీడియా టుడే):-** మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించారు. అని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. అదేవిధంగా 574 కీర్తన్ కుమార్. 572 వీరేంద్ర. 570 లోకేష్. అదేవిధంగా మొత్తం 73 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. అందులో 60 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

## పేద ప్రజల కోసం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ " శ్రీ హాస్పిటల్స్"

**-పేద ప్రజలకు అరుదైన వైద్యం శ్రీ హాస్పిటల్- గుర్రం సత్యనారాయణ.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ప్రస్తుతం ఉన్న కాలంలో వైద్యం అంటేప్రజలు అడలెత్తిపోతున్నారు. వైద్యం పేరుతో కార్పోరేట్ వ్యవస్థ పేద ప్రజలను పట్టిపీడిస్తున్నాయి .ఖమ్మం నగరంలో కార్పోరేట్ కు దీటుగా నేరుగా ప్రజలే స్పందించే విధంగా మధ్యవర్తులు,ఆర్ఎంపీలు లేకుండా అరుదైన వైద్యం అందిస్తున్న ఏకైక హాస్పిటల్ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. పేద ప్రజలు సహాయం అని వస్తే వెంటనే స్పందించే వ్యక్తి శ్రీ హాస్పిటల్ మేనేజ్మెంట్ గుర్రం సత్యనారాయణ.అదే వ్యక్తిత్వంతో శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను స్థాపించి స్పెషలిస్టు డాక్టర్లను,పిల్లల వైద్య నిపుణుల సారథ్యంలో అరుదైన వైద్యం అందిస్తున్నామని అన్నారు.పేద ప్రజలు నేరుగా సంప్రదించే సౌలభ్యం కల్పిస్తున్నామని ఎమర్జెన్సీ కేసులు సకాలంలో స్పందించి చూడబడతాయని అన్నారు.పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తామని అన్నారు. హాస్పటల్లో 15 రోజుల పాటు ఉచితంగా ఓపి చూడబడును, అన్ని రక్త పరీక్షలపై 50% డిస్కౌంట్ ఇవ్వబడుతుందని హాస్పిటల్ మేనేజర్ మణికంఠ తెలిపారు.ప్రజలకు అణువుగా వైరా రోడ్డు, పాత బస్టాండ్ కి దగ్గరగా,ఆర్ సిఎం చర్చ్ ఎదురుగా హాస్పటల్ ఉంటుందని తెలియజేశారు.

# ఎర్రజెండా త్యాగాలకు, ప్రశ్నించే తత్వానికి ప్రతీక

- మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి.
-కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం. డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్
- లేబర్ కోడ్ లు తక్షణమే రద్దు చేయాలి.బాలకిషన్ సిపిఐ జిల్లా కార్యదర్శి.
- దేశ సంపదకు చిహ్నం కార్మికులు,శ్రమజీవులే. డాక్టర్ రంగా అజ్మీర జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్.
- 141వ,మే డే సందర్భంగా జనరల్ ఆసుపత్రిలో కార్మిక భారీ ర్యాలీ, సభ, ఘనంగా మేడే వేడుకలు




**మహబూబ్‌నగర్. మే01(మీడియా టుడే):-**

ఎర్రజెండా అంటేనే ధైర్యానికి త్యాగాలకు ప్రశ్నించే తత్వానికి ప్రతీక అని మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. 141 వ మేడే వేడుకలను పురస్కరించుకొని ఏఐటియుసి అనుబంధం మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, మెడికల్ కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నేతృత్వంలో శుక్రవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మహిళా కార్మికులు ఎర్ర చీరలు, పురుష కార్మికులు ఎర్ర చొక్కాలు ధరించి ఎర్రజెండా చేతబట్టి కళాకారుల ఆటపాటలతో మహిళా కార్మికుల కోలాట నృత్యాలతో భారీ ర్యాలీ కొనసాగింది. ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులకు ఆసుపత్రి వైద్య సిబ్బందికి మేడే కార్మిక దావత్ పేరిట నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రంగా అజ్మీర ప్రారంభించి పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికులకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ:- పని గంటల తగ్గింపుకై చికాగో నగరంలో సాగిన విరోచిత పోరాట ఫలితమే మేడే అని అన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో కాంగ్రెస్ పార్టీ, ఎర్రజెండనే పోరాడి బ్రిటిష్ ముష్కరులను తరిమి కొట్టారని అన్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడు కార్మికుల పక్షమేనని అన్నారు. కార్మికులు ఎలాంటి సమస్య ఉన్న అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ మాట్లాడుతూ:- కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నల్ల చట్టాలతో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలను మోడీ ప్రభుత్వం దివాలా తీస్తుందని అన్నారు. మేడే ఉద్యమ స్ఫూర్తితో పాలకుల కార్మిక వ్యతిరేక నిర్ణయాలను ఉద్యమాలతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగా అజ్మీర మాట్లాడుతూ:- దేశ సంపదకు చిహ్నం కార్మికులు శ్రమజీవులే అని కొనియాడారు. శ్రమజీవులు లేకపోతే ఉత్పత్తి లేదని నూతన ఉత్పత్తి లేని దేశం మనుగడ సాగించలేదని అన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య, సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వారిని ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికుల ప్రపంచ పండుగ మేడే రోజున కార్మికులకు కడుపునిండా మంచి రుచికరమైన భోజనం అందించాలని సంకల్పం ఎంతో గొప్పదని ఏఐటియుసి నేతలను అభినందించారు. సూపరిండెంట్ డాక్టర్ రంగా మాట్లాడుతూ:- దేశ సంపదకు చిహ్నం కార్మికులు శ్రమజీవులే అని అన్నారు. ఉత్పత్తికి మూలం శ్రామికులే అని అన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ కార్మికుల పాత్ర మరిచిపోలేనిదని అన్నారు. అంతర్జాతీయ కార్మికుల పండగ మేడే రోజును కార్మికుల కడుపుకు ఎంతో రుచికరమైన భోజనం అనేక వ్యయ ప్రయాసల కూర్చి అందించడం స్ఫూర్తిదాయకమని ఏఐటీయూసీ నేతలను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ నేత హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ:- మోడీ సర్కార్ ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నదని దీని ఫలితంగా అన్ని రంగాల ప్రజలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. లేబర్ కోడ్ లు కార్పొరేటు శక్తులకు సంపద కేంద్రీకృతానికే తీసుకొచ్చారని కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ రాష్ట్ర నేతలు సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పి .సురేష్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు రాజేందర్ రెడ్డి, బెక్కరి మధుసూదన్ రెడ్డి గట్టు వెంకటరెడ్డి, రాములు యాదవ్, ఏఐటీయూసీ నేతలు భాస్కర్, వెంకటేష్, అరుణ్,రంగయ్య, మొగులయ్య,దేవానంద్, బాలకోటి, చెన్నయ్య,గోపాల్ నాయక్, కామేష్, సతీష్ రెడ్డి,కరుణాకర్, అంజి, బాలరాజ్,లోకేష్, యాదయ్య,యాదగిరి, నరేష్,కృష్ణ,భీమయ్య,ప్రతాపరెడ్డి, గోపాల్ సాయి ప్రకాష్,కార్మిక కళాకారులు టంకర వెంకటయ్య, ఎస్. మన్యం,శ్రీను,మన్యం, వరలక్ష్మి,ఇందిర,అరుణ, సునీత,రాధా,సుధా, జ్యోతి, బుజ్జి, అలివేలమ్మ,వసంత, సబిత,మంజుల, విజయనిర్మల, లక్ష్మి, సరోజ, పద్మ, రైతు సంఘం జిల్లా నేత చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో INTUC ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రాజజ సభ్యులు పెండెం రామానంద్**




**వరంగల్ జిల్లా బ్యూరో మే 01,మీడియా టుడే.**

ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా నర్సంపేట పట్టణంలో INTUC ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాజజ సభ్యులు పెండెం రామానంద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ కూడలి నుంచి పెద్ద ఎత్తున కార్మికులు, కార్మిక నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ ఆవరణలోని కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ అడ్డ వరకు కొనసాగింది. అక్కడ కార్మికుల జెండా గద్దె వద్ద కొబ్బరికాయ కొట్టి, జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కార్మికుల కష్టమే దేశ అభివృద్ధికి మూలం అని, తమ చెమటతో దేశ ప్రగతిని ముందుకు నడిపిస్తున్న ప్రతి కార్మిక సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్మికుల శ్రమే దేశానికి నిజమైన సంపద అని, వారి అంకితభావమే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని కొనియాడారు .కార్మికుల హక్కులను పరిరక్షించడం, వారి సంక్షేమాన్ని కాపాడడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మిక వర్గానికి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, వాదీజ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, INTUC పట్టణ అధ్యక్షులు కంచు రవి, ×చీఖజ డివిజన్ ఇంచార్జ్ ఆకు తోట ఇంద్రసేనారెడ్డి, కాకతీయ ఆటో డ్రైవర్ యూనియన్ టౌన్ అధ్యక్షులు ఇస్త్రం కుమార్, టౌన్ ఇంచార్జ్ కొమ్ము వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల ప్రసన్న శ్రీనివాస్, ఎండి అయూబ్ ఖాన్, ఎలకంటి విజయ్ కుమార్, పొన్నాల మనిషా ప్రకాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగెల్లి సారంగం, కటా రఘు, దండెం రతన్, గండు గిరి, లక్కర్స్ రమేష్, బిట్ల మనోహర్, అడ్వకేట్ కందకట్ల వీరేశం, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చిప్ప నాగ, మెర్గు కిరణ్, భూక్యా గణేష్, దేవోజు హేమంత్, చీకటి శివమణి, నాడెం కన్నా, అభి మరియు వివిధ అడ్డాల కార్మికులు, కాకతీయ ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎదుటివారి కూడా ప్రమాదమే


**రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం**

**రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి**

**99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలు**

**హెడ్ కానిస్టేబుల్ జీవన్, సత్యనారాయణ**




**మీడియా టుడే చిన్నంబావి మే 1**

చిన్నంబావి మండల కేంద్రంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలు చిన్నంబావి పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మేడే సందర్భంగా చిన్నంబావి మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న కార్మికులకు మే డే సందర్భంగా చిన్నంబావి పోలీస్ వారు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ జీవన్, సత్యనారాయణ మాట్లాడుతూ, వాహనదారులు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. లైసెన్సు లేని డ్రైవింగ్ నేరమని సూచించారు. అనుభవం లేకుండా డ్రైవ్ చేసి ప్రమాదాలకు గురి కావొద్దు, బాధ్యతగల పౌరులుగా వ్యవహరించండి ట్రాఫిక్ నిబంధనలు పాటించండి. రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలకు గురికాకుండా ప్రయాణించండి. రహదారి భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు సామాజిక బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా పోలీస్ వారు కోరారు. బైక్ రేసింగ్ లకు దూరంగా ఉండాలి మద్యం సేవించి వాహనాలు నడప రాదని సూచించారు. రహదారి భద్రత అనేది కేవలం వారోత్సవాలకే పరిమితం కాకుండా నిత్యజీవితంలో భాగంగా మారాలని ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు. ఫోన్ ద్వారా సైబర్ నేరగాళ్లు ఓటీపీలు అడిగితే ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేయకూడదని తెలిపారు. అలాగే గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యత, మూఢనమ్మకాల నివారణ, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జీవన్, సత్యనారాయణ, పార్వతి, గౌస్, పిక్కిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం " మేడే ". వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , మే 01 :**
కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ కార్మికులతో కలిసి మే డే వేడుకలు జరుపుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, ఆర్టీసీ ఈడి సోలమన్, కౌన్సిలర్ లు,ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, ఏసిపి సదానందం,ఆర్టీసీ కార్మికులు.మేడే వేడుకల్లో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించిన సభ.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులకు శ్రమైక జీవులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు.మేడే ను హుస్నాబాద్ ఆర్టీసీ డిపో లో జరుపుకుంటున్నాంప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహా లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.మీ సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రి గా ప్రభుత్వానికి వారధి గా ఉంటా.

# అసంఘటిత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే

**ఖమ్మం మే 1 (మీడియా టుడే)**
ఖమ్మం నగరం: అసంఘటిత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం డిపో రోడ్ లో నందు ఘనంగా మే డే కార్యక్రమం ఏర్పాటు చేసి జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను జండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక సంఘాల జిల్లా గౌరవ అధ్యక్షులు చిర్ర రవి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ కార్మికులు తమ హక్కుల కోసం అమెరికా చికాగో రాష్ట్రములో జరిగిన వీరోచిత పోరాట వలనే ఈనాడు ప్రపంచవ్యాప్తంగా కార్మిక హక్కులు పని దినాలు పనికి తగ్గ వేతనం లభించిందని ఈనాడు ప్రపంచ దేశంలో, భారత దేశంలో కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఈనాడు ఈ మేడే సందర్భంగా అసంఘటిత కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని చిర్రా రవి అన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ మానిటరింగ్ రాష్ట్ర నాయకులు గుంతెటి వీరభద్రయ్య మాట్లాడుతూ ఈనాడు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో కార్మికులకు ఎనిమిది గంటలు పని వేతనం లభించిందని ఈనాడు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందుతున్నాయని గుంతేటి అన్నారు ఈ కార్యక్రమంలో మోడం వెంకన్న, పమ్మి రవి, పాగి వెంకన్న, నరేందర్, ప్రభాకరా చారి, నాగరాజు, అవుట్ సోర్సింగ్ యూనియన్ ప్రెసిడెంట్ రమేష్, సుధీర్, కత్రం పుష్ప రాజ్, మేకల రవి కుమార్ తదితరులు మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు


# యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (మీడియా టుడే) 01 మే, 2026**
10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ తర్వాత, ఉన్నత చదువుల కోసం సరైన స్ట్రీమ్ ఎంపిక99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సుకు హాజరైన కలెక్టర్ యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ సంబంధిత యువతతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కెరీర్ గైడెన్స్ పై యువతకు పలు సూచనలు సలహాలు అందించారు. యువతకు కెరీర్ తాను ఎంచుకున్న రంగంలో నాణ్యమైన గుణాత్మక విద్య ద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించాలని ప్రతి విద్యార్థి జీవితంలో ఏదో ఒకసారి ఓటమి అనేది తలుపు తడుతుందని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు ఓటమి గెలుపుకు నాంది అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి మరలా కష్టపడి చదివి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని. అన్నారు.విద్యార్థులు మరియు ఉద్యోగులు తమ ఆసక్తులు, నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వానికి తగిన సరైన వృత్తి మార్గాన్ని ఎంచుకోవడంలో సహాయపడే ఒక వ్యవస్థీకృత ప్రక్రియ. అని వివరించారు.ఇది సరైన కోర్సుల ఎంపిక, లక్ష్య నిర్దేశం, మరియు ఉద్యోగ అవకాశాలను గుర్తించడంలో మార్గనిర్దేశం చేస్తుందన్నారు.జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన కెరీర్ గైడెన్స్ శిక్షణ మీకు ఎంతగానో దోహదపడుతుందని మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోషించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం కెరీర్ గైడెన్స్ యువత భవిష్యత్తుకు మార్గనిర్దేశంగా పనిచేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువతీ యువకులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పలు శుభకార్యాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి హాజరు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 01 :**
కరీంనగర్‌లో సిరిసిల్ల జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పెరుంబుదూర్ వినోద్ - మాధవీలత దంపతుల కుమార్తె రష్మీ వివాహానికి మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సి సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. శుక్రవారం కరీంనగర్లోని సత్యరత్నం గార్డెన్లో జరిగిన ఈ వివాహానికి హాజరై యువతను వధూవరులను ఆశీర్వదించారు.

**సీతారాంపూర్ లో...**
కరీంనగర్ మండలం సీతారాంపూర్ కాలనీలోని ఈ.ఎన్ గార్డెన్స్ లో గట్టు దుద్దెనపల్లి మాజీ సర్పంచ్ పెంచాల వసంత - రాజయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అలాగే సీతారాంపూర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన ముదిగంటి మంజుల - జీవన్ రెడ్డి కూతురు వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**పొత్తూరు లో...**
ఇల్లంతకుంట పొత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

**గాలిపెల్లిలో...**
ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలోని సామ ఏ.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జంగపల్లి గ్రామానికి చెందిన తాడూరి లలిత- ధర్మారెడ్డి కుమారుని వివాహానికి మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.

**చిక్కుడువానిపల్లిలో...**
ఇల్లంతకుంట మండలం చిక్కుడువానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## వి. హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలిపిన రోహిన్ రెడ్డి

**అంబర్ పేట మే 01 (మీడియా టుడే):**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అంబర్ పేట ఇంచార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డి బాగ్ అంబర్ పేట్ వీహెచ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి . హనుమంత రావుకు ప్రభుత్వ సలహాదారు పదవితో పాటు 'క్యాబినెట్ హోదా'ను ప్రభుత్వం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న



హనుమంతరావు సేవలను ప్రభుత్వ పాలనలో వినియోగించుకోవడం శుభ పరిణామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫిషర్ డిపార్ట్మెంట్ చైర్మన్ మెట్టు సాయి, నాయకులు ఆర్. లక్ష్మణ్ యాదవ్, అప్సర్ యూసుఫ్ జాహి , మాజీ కార్పొరేటర్ పుల్ల నారాయణస్వామి, ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, గడ్డం శ్రీధర్, దిలీప్ కుమార్ నేత, ఫరీద్, లక్ష్మణ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు నియామకం



**మెదక్ జిల్లా (మీడియా టుడే) 01 మే 2026**
కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇంచార్జి జిల్లా విద్యాధికారి యస్. రాజుశుక్రవారం ఇంచార్జి జిల్లా విద్యాధికారిగా. ఎస్ రాజుబాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ గారిని పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్యా వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి ,ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ,విద్యాశాఖ పర్యవేక్షకులు లక్ష్మీకాంత్ మరియు సమగ్ర శిక్ష అధికారులు నవీన్ రాజులు పాల్గొన్నారు

# ఘనంగా కార్మిక దినోత్సవ ఉత్సవాలు



**జగిత్యాల మీడియా టుడే- మే 1**
మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం పార్టీ మరియు వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని కార్మిక సోదరులు ఘనంగా కార్మిక దినోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఒకరికోకరు ఆప్యాయంగా కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు..ఈ కార్యక్రమంలో మహమ్మద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఇందూరి సులోచన , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల సురేష్, వెంకటేశ చారి వేల్లంపల్లి వెంకటేశ్వర చారి, రామ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

# 140వ మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమిద్దాం

### మేడే వారోత్సవాలు జయప్రదం చేయండి




**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 1**
శుక్రవారం నాడు మెదక్ పట్టణ కేంద్రంలో మేడే సందర్భంగా 140వ మేడే సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. CITU కార్యలయం కేవల్ కిషన్ భవన్ దగ్గర, మున్సిపల్ కార్యాలయం, MCH హాస్పిటల్ , రైల్వే స్టేషన్, భవన నిర్మాణ కార్మికుల అడ్డ, PACS గోదాం వద్ద సిఐటియు జండాలు ఆవిష్కరణ జరిగాయి. అనంతరం పోస్టపీసు దగ్గర మేడే సభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశంప్రసంగిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన గత 13 సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 100 సంవత్సరాల క్రితం నుండి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కలిపి వేసి 4 లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చింది. ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తెస్తూ కార్మిక వర్గానికి సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితమై హక్కు కనీస వేతనం అడిగే హక్కు పిఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలకు నోచుకోకుండా కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక కార్మిక వర్గం ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని దేశంలో సంఘటిత అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక చాలా ఇబ్బంది గురవుతున్నారు. అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని దినానికై ఉవ్వెత్తున కార్మిక వర్గం పోరాటం చేసి రక్త తర్పణంలో రక్తంలో తడిసిన గుడ్డని ఎర్రజండగా మేడే జెండా ఎగరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సరళీకరణ నూతన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి జే.సంతోష్, వికలాంగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ నాయకులు షౌకత్ మున్సిపల్ యూనియన్ కార్మికులు రాజా శేఖర్ ఏసు మల్లేశం శోభ ఎల్లవ్వ,ఉషవ్వ పోచమ్మ, శేఖర్,అంజి,హమాలీ కార్మికులు బాల్ నర్సు, మల్లేశం,గట్టయ్య బాలు, ఆంజనేయులు, హనుమంత్,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# ఉచిత ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజామాబాదు, మే 01 : (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవ్ వాడ లో గల షెడ్యూల్డు కులాల వసతి గృహంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఫౌండేషన్ కోర్సును కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ప్రారంభించారు. ఇప్పటివరకు 10 బ్యాచ్ లలో 800 మందికి శిక్షణ అందించగా, వారిలో 199 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం 11వ బ్యాచ్ లో 93 మంది ఫౌండేషన్ కోర్సులో చేరారని, వీరికి ఐదు నెలల పాటు ఉచిత భోజన వసతి సదుపాయాలతో నాణ్యమైన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. వారి విద్యాభివృద్ధికి కూడా ఎనలేని ప్రాధాన్యతనిస్తూ, పోటీ పరీక్షలలో ప్రతిభను కనబర్చి ఉద్యోగ అవకాశాలు పొందేలా స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తూ ఉచితంగా శిక్షణ అందిస్తోందని అన్నారు. ఈ అవకాశాన్ని సరైన విధంగా వినియోగించుకుంటే, ఆశించిన విధంగా ప్రభుత్వ కొలువు దక్కించుకోవచ్చని, భవిష్యత్తు ఎంతో బాగుంటుందని హితవు పలికారు. సమయాన్ని వృధా చేయకుండా, గట్టి సంకల్పంతో కృషి చేయాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఏకాగ్రతతో కష్టపడి చదవాలని కర్తవ్యాన్ని బోధించారు. ఆంగ్లంలో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల కాకముందు నుండే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని మార్గనిర్దేశం చేశారు. అంతకుముందు కలెక్టర్ వసతి గృహంలోని గదులు, కిచెన్ తదితర వాటిని సందర్శించి భోజన, వసతి సదుపాయాలు పరిశీలించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థుల కోసం పోటీ పరీక్షలకు ఉపయోగపడే అన్ని రకాల బుక్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రజిత, సహాయ అధికారి రాజ గంగారాం, స్టడీ సర్కిల్ డైరెక్టర్ దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించిన సి ఎస్ రామ కృష్ణా రావు

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 1**



శుక్రవారం డా బిఆర్అంబే ద్కర్ సచివాలయం హైదరాబాద్ నుండి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారం, నీట్ పరీక్ష, జనగణ, రెడ్ క్రాస్ సభ్యత్వం తదితర అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్ లతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న సి ఎస్ రామ కృష్ణా రావు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి. ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ బదిలీలలో పారదర్శకంగా ఖాళీలు చూపించాలి

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



సాధారణ బదిలీల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి అన్ని వేకెన్సీలను స్పష్టంగా చూపించాలని తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఫోరం ప్రతినిధులు ఈరోజు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీమతి జి.జ్యోతి ని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో ప్రధానంగా ఖమ్మం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖలలోగతంలోమూసివేయబడిన వసతి గృహాలలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను ప్రస్తుత వేకెన్సీ జాబితాలో చేర్చాలనీ,విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రీమెట్రిక్ హాస్టల్స్‌ను అవసరమైన చోట కాలేజీ హాస్టల్స్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలనీ,ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సాధారణ బదిలీల ప్రక్రియలో ఉద్యోగ సంఘాలతో సంప్రదింపులు జరపాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కే. వీరభద్రరావు, ఎస్.వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంకటకృష్ణ, కృష్ణకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో "4" లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాటం చేయాలి

## చిన్నంబావి మండల అధ్యక్షుడు రాజు



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే ఒకటి**

చిన్నంబావి మండలం కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, ప్రజావ్యతిరేక చట్టాలకు, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని మండల అధ్యక్షుడు రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. చిన్నంబావి మండల కేంద్రంలో కార్మికులతో కలిసి టి యు సి ఐ, జెండను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని, శ్రమ దోపిడికి, సామ్రాజ్యవాద పెట్టుబడిదారు దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా 1886 సంవత్సరంలో పెట్టుబడిదారులకు కార్మికుల కు మధ్య జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలర్పించారని అన్నారు. ఆ పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కార్మిక హక్కులు చట్టాలు చేయబడ్డాయని నేడు వాటిని అన్ని కార్మిక సంఘాలు ఆ ఫలాలను అనుభవిస్తున్నారని మరికొన్ని సాధించుకోవడానికి కార్మికులు ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తున్నారని వారు తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను,నిరంకుశంగా వివరిస్తూ నాడు సాధించుకున్నా చట్టాలను కాలరాస్తూ కొత్తగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని దాని ద్వారా కార్మిక హక్కులన్నీ కాలరాయపడుతున్నాయని అన్నారు. సమ్మెకు కనీస వేతన హక్కు ప్రశ్నించే తత్వాన్ని పూర్తిగా చంపివేయలని మోడీ ప్రభుత్వం నియంతలాగా వ్యవహరిస్తుందని,తిరిగి మళ్లీ 12 గంటల పని విధానాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని దానికి వ్యతిరేకంగా కార్మికులంతా పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకోవడంలో కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు మే డే ఎర్రజెండా సొత్తు అని కార్మికులంతా ఎర్రజెండా పక్షాన వాడవాడల గ్రామ గ్రామాన పల్లె పల్లె న మేడే వారోత్సవాలు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నంబాయి మండల అధ్యక్షుడు రాజు ఉపాధ్యక్షుడు ప్రసాద్ రామకృష్ణ. ఆది శ్రావణి గోవిందమ్మ.బాలపీర్ రాముడు.పద్మ. పెద్ద నాగన్న. చిన్న నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల గెలుపు ప్రజల గెలుపు

## ఖేడ్ డిపోలో ఆర్టీసీ విజయోత్సవాలు - ఎమ్మెల్యే సంజీవరెడ్డి హర్షం

**నారాయణఖేడ్:**

ఆర్టీసీ కార్మికుల విజయం అంటే ప్రజల విజయం అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఖేడ్ ఆర్టీసీ డిపోలో కార్మికులు నిర్వహించిన విజయోత్సవ సంబురాలు ఉత్సాహభరితంగా సాగాయి. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కార్మికులతో కలిసి సీఎం, డిప్యూటీ సీఎం, రవాణాశాఖ, జిల్లా మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను కాపాడుకోవడం కార్మికులు, ప్రజల సమిష్టి బాధ్యత అని అన్నారు. సంస్థ అభివృద్ధికి కార్మికులు చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని కొనియాడారు. ఈ విజయోత్సవం ప్రతి ఉద్యోగి కష్టానికి ప్రతీక అని పేర్కొన్నారు.ప్రభుత్వం ఎప్పటికీ ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, సంస్థను లాభాల దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఖేడ్ డిపోలో సమస్యల పరిష్కారం, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, కార్మికులకు అనుకూలమైన పని వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంస్థ బలోపేతానికి కార్మికులు మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎం సుబ్రహ్మణ్యం, ఎంఎఫ్ శ్రీనివాస్‌రావు, ఎస్టీ నందులాల్, ఆర్టీసీ జేఏసీ చైర్మన్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.రైతులకు అండగా ప్రభుత్వం -- కొనుగోలు కేంద్రాలే ఆధారంరైతులకు లాభం చేకూర్చేందుకు




ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. నిజాంపేట్ మండలంలోని నాగ్‌ధర్, బాచేపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో పాటు బాచేపల్లిలో సీసీ రోడ్డు, బోర్‌వెల్‌ను ప్రారంభించారు.సన్నబియ్యం రైతులకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందజేస్తున్నామని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వంశీ, గోలి రాములు, పత్రిగారి లక్ష్మి, పి. శ్రీకాంత్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులే సమాజ నిర్మాణానికి పునాది

## మేడ్చల్‌లో ఘనంగా మే డే వేడుకలు- కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - జిల్లా కలెక్టర్ మనూ చౌదరి - ఉత్తమ ఉద్యోగులకు సత్కారం- అవగాహన శిబిరాలకు శ్రీకారం



**మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 1):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను ఘనంగా నిర్వహించారు. సమాజ నిర్మాణంలో కార్మికుల అపార సేవలను స్మరించుకుంటూ శుక్రవారం వారి కృషికి అభినందనలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అదనపు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ,.. కార్మికుల కృషి దేశ ఆర్థికాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి కార్మిక సంక్షేమ పథకాల సమర్థ అమలు అత్యంత ముఖ్యమని తెలిపారు. కలెక్టరేట్ ఏవో సుజాత కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అంజనేయులు, ఈఎస్ఐ విభాగానికి చెందిన డా. కనక దుర్గాదేవి, ఐటీఐ మేడ్చల్ ప్రిన్సిపాల్ హనుమా నాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మనోహర్ రెడ్డి లను ప్రశంసిస్తూ సత్కరించారు. అదనంగా బాల కార్మికత్వం నుండి రక్షించబడి ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న కుమారి మీనాను "బెస్ట్ చైల్డ్ సర్వైవర్"గా గుర్తించి సత్కరించారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ లక్ష్మీపతి కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన అవసరాన్ని వివరించగా, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ రాధిక నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుపై దృష్టి పెట్టాలని సూచించారు.అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు సాయి సుమన్ పి. అంజనేయులు కార్మిక చట్టాలు (లేబర్ కోడ్స్), ఉద్యోగుల హక్కులపై అవగాహన కల్పించారు. కార్మికులు తమ హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని తెలిపారు.జిల్లాలో కార్మికులకు అవగాహన కల్పించేందుకు మే 2 నుండి 10 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరాల్లో కార్మిక చట్టాలు, భద్రతా ప్రమాణాలు, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నారు.

# భట్టి ఆదేశాలతో మక్క కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర్

## ధాన్యం కాటాలు గోడౌన్లుకు తరలించే బాధ్యత తీసుకోవాలి



**మీడియా టుడే మధిర:**

మొక్కజొన్నలు ధాన్యం కొనుగోలు వాటి ట్రాన్స్పోర్ట్ మరియు గోడౌన్లలో దిగుమతులకు సంబంధించిన క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇబ్బందుల గురించి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు వివరించారు. తక్షణమే స్పందించిన భట్టి నూతన కలెక్టర్ టీఎస్ దివాకర్ తో శరవాణిలో మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు మరియు ట్రాన్స్పోర్ట్ గోడౌన్ సామర్థ్యం రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని తక్షణమే స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి వీలైన త్వరగా మొక్కజొన్నలు దాన్యం కాంటాలు మరియు గోడౌన్లకుతరించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఆమేరకు శుక్రవారం మధిర మార్కెట్ను సందర్శించి దీనికి సంబంధించిన మార్గదర్శకాలను తయారుచేసి రెండు రోజుల్లో మొక్కజొన్నలను గోడౌన్లకు తరలించే చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎర్రుపాలెంమండలంలో గల మార్కెట్ యార్డు గోడౌన్లో మొక్కజొన్న నిల్వలకు అనుకూలంగా ఉన్నాయా అని అడగగా అనుకూలంగా ఉన్నాయని ట్రాక్టర్ ద్వారా ట్రాన్స్పోర్ట్ చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని చైర్మన్ కోరారు. మార్కెట్ సాధక బాధలను తెలిపిన వెంటనే స్పందించి కలెక్టర్ ను ఆయా ప్రదేశాలకు పంపించి నా ఉప ముఖ్యమంత్రి కి మధిర నియోజకవర్గ రైతుసోదరుల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్. ఆయన వెంట డి ఎం ఓ ఎం డి అల్లిమ్, తాసిల్దార్ ఆర్ రాంబాబు, సిబ్బంది, తదితరులు ఉన్నారు

# కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు

## ఐదుగురు విద్యార్థులకు టాప్ ర్యాంకులు




**నిజామాబాదు, మే 01 : (మీడియా టుడే ప్రతినిధి):**
కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు...మీడియా టుడే ప్రతి నిధి తో తెలిపారు.ఐదుగురు విద్యార్థులకు టాప్ ర్యాంకులు... పదో తరగతి పరీక్ష ఫలితాలలో నిజామాబాద్ కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు దక్కాయి. బుధవారం వెలువడిన ఎస్ ఎస్ సీ రిజల్ట్ లో కాకతీయ ఒలంపీయాడ్ విద్యార్థులు మరియా అరీశా 589/600,సీఎచ్. వర్ష 588/600,బి. శ్రీకర్ 585/600,జాహ్నవి583/600, అక్షర583/600మార్కులతో స్టేట్ ర్యాంకులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విధ్యార్థులను పాఠశాల డైరెక్టర్ సిహెచ్ రామోజీరావు అభినంధించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ...కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో స్కూల్ స్థాయి నుండి ఐఐటి ఉండటం వలన ప్రణాళికా బద్దంగా ఉండటం వలన స్కూలు తరువాత ఇంటర్మీడియట్ లో జాతీయ స్థాయి ఐఐటి మెడికల్ పరీక్షలలో రాణిస్తు, అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారు అన్నారు.అందుకు 2025, 2026 ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాలే నిదర్శనమని ఈ రోజు విడుదలైన ఎస్ఎస్ సి ఫలితాలలో స్టేట్ ఫస్టో పాటు వివిధ స్టేట్ ర్యాంకులు సాధించిన కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులను అభినందించిన డైరక్టర్ సి.హెచ్.రామోజీ రావు తెలిపారు. ఇంటర్మీడియట్ లో ఆత్రుత పడితే జాతీయ స్థాయి ఐఐటి మెడికల్ పరీక్షలలో రాణించలేరని స్కూలు స్థాయి నుండే ఐఐటి ఫౌండేషన్ ఉదయం రెగ్యులర్ సిలబస్ తో పాటు మద్యాహ్నం ప్రతిరోజు ప్రతి సబ్జెక్టుని కాలేజి ఎంసెట్ స్థాయి లెక్చరర్ లతో శిక్షణ ఇప్పించడం వలనే ఉన్నతమైన ర్యాంకులు సాధించగలుగుతారు అని తెలిపారు. అందుకే విద్యార్థుల తల్లి దండ్రులు స్కూలు స్థాయిలోనే త్వరపడాలి. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని డైరక్టర్ సి.హెచ్.తేజశ్విని తెలిపారు.అనుభవం ఉన్న అధ్యాపకులు విద్యార్థులపై అను నిత్యం తమ పర్యవేక్షణ కలిగియున్న ఇన్ చార్జులు నాన్ టీచింగ్ సిబ్బంది తల్లి దండ్రుల ప్రోత్సాహం విశేష అనుభవం కలిగిన యాజమాన్యం ఇంతటి అద్భుతమైన విజయాలను సాధించిన కాకతీయ విద్యార్థినీ విద్యార్థులందరికి శుభాకాంక్షలని కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఎం.డి. ఫరీదుద్దిన్ తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను కారకులైన కాకతీయ విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు. విశేషమైన కృషినందించిన ఉపాధ్యాయులకి ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులకు సిబ్బందికి చైర్ పర్సన్ సి.హెచ్.విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కళాశాలల ప్రిన్సిపాల్స్ సందీప్ కులకర్ణి వి రణధీశ్ శర్మ కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్స్ నటరాజ్ చంద్రశేఖర్ సుచరిత వైస్ ప్రిన్సిపల్స్ కవిత ఫనీంధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 1**
కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ సర్కిల్ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షులు అశోక్ ఘనంగా కార్మికుల జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేడే అనేది సాధారణ పండుగ కాదని, కార్మికులు తమ హక్కుల సాధన కోసం రక్తం చిందించి సాధించిన చారిత్రాత్మక దినమని పేర్కొన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలోని హే మార్కెట్ ప్రాంతంలో కార్మికులు 18 గంటల పని భారాన్ని 8 గంటలకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఆ సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఆ రక్తసిక్త పోరాటం నుంచే ఎర్రజెండా జన్మించిందని ఆయన గుర్తు చేశారు. ఆ త్యాగాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులు పరిరక్షించబడుతున్నాయని చెప్పారు.కార్మికుల ఐక్యతే వారి బలం అని, తమ హక్కుల సాధన కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉస్మాన్, సాయిలు, తోపిక్ అలీ, వెంకటేశం, బిక్షపతి, అజీజ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలకు మద్దతు ధర ఇవ్వాలి

## కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఘాటు విమర్శలు

**నారాయణఖేడ్:** నియోజకవర్గంలోని రైతులు పండించిన జొన్న పంటను ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కల్హేర్ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలో రైతులు జొన్నలు, కందులు, మొక్కజొన్న వంటి పంటలను విస్తృతంగా సాగు చేశారని, ముఖ్యంగా కల్హేర్ మండలంలో జొన్న పంట అధికంగా పండించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మద్దతు ధరకు జొన్నలను కొనుగోలు చేయడానికి వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి, చివరి గింజ వరకు కొనుగోలు చేసినట్లు గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పంటలను కొనుగోలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ఎన్నికల సమయంలో అన్ని పంటలను కొనుగోలు చేసి బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీలను విస్మరించిందని ఆరోపించారు. కొన్ని గ్రామాల్లో రైతులు కొనుగోలు కేంద్రాల కోసం అడిగితే, వాటిని ఏర్పాటు చేయమని ఎమ్మెల్యేలు చెప్పడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి రైతుల వద్ద ఉన్న జొన్నలను కొనుగోలు చేయాలని, లేకపోతే రైతుల తరఫున ఉద్యమాలు చేపడతామని



హెచ్చరించారు. పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రామ్ సింగ్, మాజీ కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్ వెంకట్ నాయక్, మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ ఉపసర్పంచ్లు సాయిలు, జయరాం, నాయకులు నారాయణ, నరసింహ గౌడ్, విటల్, లక్ష్మణ్ నాయక్, రవీందర్ రెడ్డి, మాణిక్ ప్రభు, పండరి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పోరాట ఉద్యమమే మే డే : సర్పంచ్ బి. వెంకట రెడ్డి

**నడిగూడెం, మే 01( మీడియా టుడే)**




మేడే ఒక చారిత్రాత్మక దినం మని కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి ప్రపంచవ్యాప్తంగా కార్మిక లోకానికి కొత్త వెలుగులు అందించిన రోజు అని రామాపురం సర్పంచ్ వెంకట రెడ్డి అన్నారు.శుక్రవారం మండల వ్యాప్తంగా మేడే ఉత్సవాలను కార్మిక వర్గాలు ఘనంగా జరుపుకున్నారు. సిఐ టియూ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో జెండా ఎగరేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.ప్రజల శ్రమను రోజుల తరబడి దోసుకుంటున్న సమయంలో మేము మనుషులమే ఈ చాకిరీ మేము చేయలేము అంటూ పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా వదిలి కార్మికులోకం కోసం విజయం సాధించిన గొప్ప దినమే మేడే అని అన్నారు.కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక సోదరులందరూ ఐక్యంగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాడాలని తెలిపారు.కార్మికులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని వారికోసం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వీరయ్య,కోటయ్య, శ్రీను, రవి, చిట్టీ, బ్రహ్మం, వీరబాబు,వెంకన్న

# ఖానాపురంలో ఉపాధి హామీ పనులపై అధికారుల తనిఖీ



**అనంతగిరి మే 1 మీడియా టుడే-:**
ఖానాపురం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో హరిసింగ్, ఎంపీవో సుష్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల నాణ్యత, కూలీల హాజరు నమోదు, మస్టర్ రోల్స్ నిర్వహణ, వేతనాల చెల్లింపుల స్థితి తదితర అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు కచ్చితంగా అమలు కావాలని అధికారాలు స్పష్టం చేశారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పనిస్థలంలో టెంట్ ఏర్పాటు చేయడం, చల్లని తాగునీరు అందించడం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం వంటి చర్యలు తీసుకోవడం పట్ల సర్పంచ్ కంటు లాజర్, ఉపసర్పంచ్ గింజుపల్లి జగ్గయ్యలను అభినందించారు. ఈ చర్యలు కూలీల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతున్నాయని వారు పేర్కొన్నారు.కూలీలతో మాట్లాడిన అధికారులు, వారికి అందుతున్న వేతనాలు, పని పరిస్థితులు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తెలియజేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు స్థిరమైన ఉపాధి కల్పించడమే లక్ష్యమని, పనులు పారదర్శకంగా, నాణ్యతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అక్షయ్ తేజ, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేంద్ర, బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఎస్సీ ఫలితాల్లో నారాయణఖేడ్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు



ఖేడ్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన సోబియా మహిన్ 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. దీంతో బాలిక తల్లిదండ్రులు కుటుంబీకులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. రాబోవు రోజుల్లో మరింత ఉన్నత విద్యాభ్యాసం చేసి మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యాభ్యాసం చేసి కార్పొరేట్ స్కూల్ స్థాయిలో మార్కులు తెచ్చుకోవడం గర్వకారణం అని కొనియాడారు. అదేవిధంగా నారాయణఖేడ్ మండలంలోని 17 ప్రభుత్వ విద్యాసంస్థలలో 97% ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి విశ్వనాథ్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే

**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 1**
కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ సర్కిల్ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షులు అశోక్ ఘనంగా కార్మికుల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేడే అనేది సాధారణ పండుగ కాదని, కార్మికులు తమ హక్కుల సాధన కోసం రక్తం చిందించి సాధించిన చారిత్రాత్మక దినమని పేర్కొన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలోని హే మార్కెట్ ప్రాంతంలో కార్మికులు 18 గంటల పని భారాన్ని 8 గంటలకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఆ సమయంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఆ రక్తసిక్త పోరాటం నుంచే ఎర్రజెండా జన్మించిందని ఆయన గుర్తు చేశారు. ఆ త్యాగాల ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులు పరిరక్షించబడుతున్నాయని చెప్పారు.కార్మికుల ఐక్యతే వారి బలం అని, తమ హక్కుల సాధన కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉస్మాన్, సాయిలు, తోపిక్ అలీ, వెంకటేశం, బిక్షపతి, అజీజ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతల స్వీకరణ



**రాయికల్-మీడియా టుడే-మే 1:**
రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా మనోహర్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు కమీషనర్ గా విధులు నిర్వహించిన కీర్తి నాగరాజు.. చొప్పదండికి బదిలీపై వెళ్లారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

**రాయికల్-మీడియా టుడే-మే 1:**
రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న చౌకిదార్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలిపారు. చౌకిదార్ పోస్టుకు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత, అసిస్టెంట్ కుక్ పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని...అభ్యర్థులు శారీరకంగా ఆరోగ్యవంతులై ఉండాలని...సంబంధిత పనిలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 5లోపు...విద్యార్హత సర్టిఫికెట్ల ప్రతులు, ఆధార్ కార్డు ప్రతులు, తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, అనుభవ పత్రాలతో మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో వ్యక్తిగతంగా సమర్పించాలని అన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం

**రాయికల్-మీడియా టుడే-మే 1:**



ధర్మపురి గ్రామానికి చెందిన గర్భిణి సుమలత ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరగా వైద్యులు రక్తం అవసరమని కుటుంబ సభ్యులకు తెలుపగా.... రాయికల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ శుక్రవారం రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వేణుగోపాల్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రాయికల్-మీడియా టుడే-మే 1:**
రాయికల్ మండలం అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని అయోధ్య గ్రామంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ నాగార్జున, సర్పంచ్ లక్ష్మి గంగాధర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మద్దతు లభిస్తుంది ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా రైతులు ధాన్యాన్ని శుభ్రపరిచి కేంద్రానికి తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేష్ ,ఆర్ఐ దేవదాస్, కార్యదర్శి నవ్య, సంఘ కార్యదర్శి ఉపేందర్, కేంద్ర ఇన్చార్జ్ హరీష్, రైతులు జీవన్ రెడ్డి, రామ్ రెడ్డి, రవీందర్, నాగేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103